హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

ఉదయం *

హైదరాబాదు
సోమవారం
22-12-1975

THE ANDHRA PATRIKA
Regd. H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 62
సంచిక : 257
పుటలు : 6
వెల: 25 పైసలు

ఆరోగ్యకరము పుష్టికరము అయిన సరముల కు
సాధన శుక్రసంజీవిన్
మిక్కిలి శక్తివంతమైన టానిక్ & అపోహము
సాధన ఔషధాలయం-కాశీ

పగటి వలె వెలుగు పొందుటకు!
బెంగాల్ ఫ్లూరసెంట్ ట్యూబులు
జి. వి. నరసింహం & కంపెనీ

గెరిల్లాదాడిలో 13 మంది చమురు దేశాల మంత్రుల నిర్బంధం

వియన్నా, డిశంబరు 21 : దవుర్జన్యవాదుల ముటా ఒకటి చిన్నరకపో మరతుపాకులతో యిక్కడ పెట్రోలియమ్ ఎగుమతి దేశాల సంస్థ ప్రధాన కార్యాలయంపై దాడి చేసి సుమారు 30 మందిని బందీలుగా పట్టుకున్నారనీ, వారిలో యీ సంస్థ తాలూకు చమురు వ్యవహారాల మంత్రులు 13 మంది వున్నారనీ పోలీస్ అధికారులు తెలియజేశారు.

భవనం గేటు వద్ద కాపలా వున్న పోలీసు ఉద్యోగిని దవుర్జన్యవాదులు కాల్చి చంపారు.

ఈ సంఘటనలో యీ సంస్థ సమావేశంలో పాల్గొంటున్న కువైట్ ప్రతినిధి ఫాదీఅలెబియా, మంత్రులు, నైజీరియా వర్గం సభ్యుడు డా. ఎం. నసీర్ గాయపడ్డారనీ, ఆయనను స్విట్జర్లాండ్ వారు ఆస్పత్రికి తీసుకుపోయారనీ గూడా పోలీసులు చెప్పడంచారు.

గెరిల్లా దవుర్జన్యవాదులు యీ దాడిలో అయిదుగురిని కాల్చి చంపినట్లు తొలివార్తలు పేర్కొన్నాయి.

ఈ ముఠా ఐదుగురు పట్టుకున్న వారిలో మంత్రులతో పాటు, సంస్థ కార్యాలయ సిబ్బంది ఆస్ట్రియాకు చెందిన టెలిఫోన్ ఆపరేటర్లు, కార్యదర్శులు వున్నారు.

ఆస్ట్రియా, ఈక్వెడార్, గబన్, ఇరాక్, నైజీరియా మంత్రులు, సౌదీఅరేబియా, పెట్రోలియమ్ శాఖ కమీషనర్, ఇండోనేషియా ప్రతినిధివర్గం నాయకుడు ప్రతినిధి వర్గాల తాలూకు అనేకమంది సభ్యులు కార్యదర్శులుగా పని చేస్తున్న బ్రిటిష్, ఆస్ట్రియా యువతులు గూడా భవనంలో వున్నారు.

తమ కోర్కెలను తెలియపరచటానికి ప్రతి రెండు గంటలకు ఒక మంత్రిని బయటికి పంపుతామని దవుర్జన్యవాదులు మొదటే ప్రకటించారు.

గెరిల్లాలు ఫ్రెంచి భాష మాట్లాడారని పోలీసులు చెప్పారు.

గెరిల్లాలు ఉదయం సుమారు 11.40 (భారత కాలమానం సాయంత్రం 4.10)కి ఆయుధాలు సంచులలో దాచి భవనంలో ప్రవేశించారు.

సమురు దేశాల మంత్రులు వచ్చే సంవత్సరం జెనెవా, లుసర విషయాలను గురించి చర్చించేందుకుగాను యిక్కడ సమావేశం జరుపుతుండగా యీ దాడి జరిగింది. నిన్న ప్రారంభమైన యీ సమావేశం నేడు పూర్తి కావలసి వుంది.

శ్రీ జంషెడ్ అమోజెగర్(ఇరాన్), శ్రీవాలెంటిన్ హెర్నాండెజ్ (వెనిజులా), శ్రీ ఈనా సయూద్ అల్ ఒటాబియా (సంయుక్త అరబ్ ఎమిరేట్లు) శ్రీ అజ్జెదీన్ అలీ మాబ్రుక్ (లిబియా) వున్నారు.

ఈ సంస్థ కార్యాలయం, ఏడంతస్థుల యీ భవనం యొక్క రెండవ అంతస్థులో వుంది. కెనెడా దవుత్య కార్యాలయం, తదితర కార్యాలయాలు గూడా యీ అంతస్థులోనే వున్నాయి.

ఈ ముఠా లోపలికి వెళ్లి కాల్పులు ప్రారంభించిన తరువాత 20 నిముషాలకు దాడిని గురించిన తొలి సూచన తెలియవచ్చింది. తరువాత అనేకసార్లు సురక్షిత పోలీసులు వినవచ్చాయి.

వెంటనే భవనం చుట్టూ ఉక్కు టోపీ పోలీసు కానిస్టేబుళ్ళు ఏర్పాటు చేయబడింది.

దక్షిణ అమెరికాకు చెందిన వ్యక్తిగా భావించబడుతున్న ఒక గెరిల్లా, యీ దాడి ప్రారంభమైన వెంటనే కాల్పులకు గురియై పొట్టలో తుపాకి గుండు దెబ్బతో గాయపడి ఆస్పత్రిలో చేర్చబడ్డట్లు పోలీసులు తెలియజేశారు. ఆయనకు శస్త్రచికిత్స జరుగుతున్నది.

1976 లో జననాల బంద్‌కు కృషి: లేడీడాక్టర్లకు రాజమల్లు సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21: 'వచ్చే సంవత్సరంలో ఒక్క బిడ్డ గూడా పుట్టకుండా నీరు చేస్తే కుటుంబ నియంత్రణ పథకం విఫలమవడమే గాక జనాభావృద్ధి అరికట్టబడి రాష్ట్రానికి నేలు బరుగుతుంది' అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి శ్రీ కోదాటి రాజమల్లు సికిందరాబాద్ గాంధీ ఆసుపత్రిలో వైద్యురాండ్ర సంఘ ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ సలహా ఇచ్చారు.

ఒక వంక వైద్యురాండ్రకు ఉద్యోగం లేదంటూ సరళ వంక ఎన్నో జిల్లాలు ఉన్న గ్రామాలకు వారు వెళ్లి ఎండుకు పని చెయ్యడానికి ముందుకు రావడం లేదని అడిగారు. పెళ్లి చేసుకున్న వారిని భర్తలు ఆటంకం పెడుతూంటే అలా ఆటంకపెట్టే వద్దని సలహా ఇస్తానన్నారు. వైద్యురాండ్ర రాండ్రకు ఉచితమైన సలహా ఇచ్చారు.

సంఘ, వ్యక్తిగత కష్టసుఖాలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి నివారించగలదని హామీ ఇచ్చారు.

సమావేశానికి మంత్రిణి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. ముఖ్య మంత్రి సత్రిమణి శ్రీమతి మంగాయమ్మ, డా. లాజరస్, డా. పి. ఎం. నాయుడు, డా. గిరిజమ్మయ్య, డా. కమలదుర్గాంబ, డా. డా. బిల్గ్రామీలకు వారు చేసిన సేవకు ప్రశంసా చిహ్నాలను అందజేశారు.

వైద్యశాఖ డైరెక్టరు డా. ఎన్. ఎన్. మాథుర్ ఒక వైద్య గ్రంథాన్ని ఆవిష్కరించారు. అదనపు డైరెక్టరు డా. శ్రీమతి రమణి సంఘాధ్యక్షురాలుగా వైద్యురాండ్ర సమస్యల గూర్చి చెప్పారు. ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. పాయ్ వైద్యులకు సలహా ఇస్తానన్నారు.

కార్మికచట్టంలో మార్పులకు కేంద్రం యోచన: రఘునాథరెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు21 :కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ఇవాళ ఆంధ్రప్రదేశ్ గుమాస్తాల సమాఖ్య వార్షికోత్సవాన్ని గాంధీ జ్ఞాన మందిరంలో ప్రారంభిస్తూ, కార్మిక చట్టంలో ఎదురవ్వాల్సిన మార్పులను వచ్చేనెల 11, 12, తేదీలలోఢిల్లీలో సమావేశమయ్యే కార్మిక మంత్రులను సంప్రదించి చెయ్యడానికి కేంద్రం పరిశీలిస్తోందని చెప్పారు.

ప్రస్తుత, ఆర్థిక, సాంఘిక వ్యవస్థ మారనంతవరకు గుమాస్తాలకు మోక్షం లేదని ఆయన ఉద్ఘాటించారు. సామ్యవాద వ్యవస్థ ఏర్పడేవరకు తమ జీతభత్యాలు, సౌకర్యాలు మెరుగు అవడానికి కృషిచేసుకుంటూ ఉండవచ్చు నన్నారు. ఉత్పత్తి సాధనాలు ఎవరి చేతిలో ఉంటాయో వారికే. లాభాలు వస్తూ ఉంటాయి గాని మధ్య తరగతి, అంతకు క్రిందివారిస్థితి, సమాజ వ్యవస్థ మారనంతవరకు బాగుపడ దన్నారు.

మేధావులు, విద్యార్థులు, కార్మికులు, గుమాస్తాలు కలిసి పని చేయాలని శ్రీ రఘునాథ రెడ్డి ఉద్బోధించారు. రాష్ట్ర కార్మిక మంత్రి లోజా చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే ఆంధ్ర కార్మికశాఖ అవసరమే నపిపిస్తోందనీ, శ్రీ అంజయ్య క్షమిని అడుగుతూ ప్రకటిస్తున్నానన్నారు.

కనీస వేతనాలు: అంజయ్య హామీ

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ టి. అంజయ్య కార్మికులకు పరిశ్రమలో భాగం పంచినప్పుడే వారికి నిజమైన మేలు కలుగగలదన్నారు. ఘెరావ్‌లు, సమ్మెలు చేస్తేగాని వాయకత్వం ఉండదనే రోగం కొందరు కార్మిక నాయకులకు ఉన్నదనీఅదిపోవాలన్నారు. పరిశ్రమలో కార్మిక నాయకత్వాన్ని యజమానులు ప్రోత్సహించాలని, జయటివారి జోక్యం ఉన్నంతవరకు పరిశ్రమ గూడా బాగుపడ దన్నారు. కేంద్రంలో మహామహులు ప్రస్తుత మంత్రితో సహా కార్మికశాఖను చేపట్టినా, మార్పులు రాలేదనీ, ఇక్కడ ఉన్నట్టి చట్టాలు ఎక్కడా లేవనీ కాలాను గుణమైన మార్పులు కేంద్ర చట్టంలో తేవడానికి ఇప్పటి మంత్రి కృషిచేయాలని హెచ్చరించారు. గుమాస్తాలకు కనీస వేతనాలు, జీతభత్యాలు, వైద్యం, వీమా, ముప్పుగు విషయాల గూర్చి సలహా మండలిని సంప్రదించి ఏర్పాటు చేయగలమని హామీ ఇచ్చారు.

సార్వజనీయ కాంగ్రెసువక్త ఉపనాయకులు శ్రీ వి. బి. రాజు 'గుమాస్తా' పత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తూ దొంగ వ్యాపారం, లాభాలు, అరికట్టడానికి గుమాస్తాలు తోడ్పడ వలన్నారు. శ్రీ రాజబహదూర్ గౌడ్ కార్మికుల హక్కుల గూర్చి గట్టిగా నొక్కి వక్కాణించారు. శ్రీ కపర్డీ కార్మికులంతా ఏకంగావాలన్నారు.

సమావేశంలో గుమాస్తాలకు గ్రాట్యుయిటీ, సాంఘిక సంక్షేమ సౌకర్యాలు, సెలవులు, కనీస వేతనాది హక్కుల గూర్చి తీర్మానాలు చేశారు. కనీస వేతనం నెలకు రూ. 250 ఉండవలన్నారు. శ్రీ ఎరిగెల భద్రయ్య అభినందనలు తెలిపారు.

గొడిమెనది ప్రవాహ గమనం మళ్లింపు: అర్స్ సూచన

బెంగుళూరు, డిసెంబరు 21 : గొడియనదీ పరీవాహ ప్రాంతంలో ప్రవాహ గమనం మళ్లింపు జరగాలని కర్నాటక ప్రభుత్వం గట్టిగా కోరుతుందని ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ నేడు విలేఖరులకు చెప్పారు. ఇలా మళ్లింపడం వలన ఆంధ్ర, కర్నాటక రెండూ కూడా ప్రస్తుతం సముద్రంలో కలిసిపోతున్న అదనపు జలాలలో కొంత భాగాన్ని వాడకం చేసుకునేందుకు నీలు కలుగుతుందని అన్నారు. చాలినంత నీరు కలదని కేంద్రం కూడా భావిస్తోందని చెప్పారు.

ఢిల్లీలో జరిగిన సమావేశం గురించి ప్రశ్నించగా, గోదావరి మళ్లింపు లాభదాయకంగా వుండగలదని సూచించారు. సమావేశంపై సంతకాలు చేశాక ఇక్కడకు తిరిగి రాగానే విలేఖరులు ఆయనను కలుసుకున్నారు. ఈ సమావేశం సాక్షికమయినదేనని, ఇంకా 700 టి.ఎం.సి. జలాల సంపత్తిని ఏర్పాట్లు జరిగాకనే తగాదా తుది పరిష్కారమైనట్టు భావించాలని శ్రీ అర్స్ వివరించారు.

రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ గురించి అడుగగా ఆయన ఛిత్రతంగా జవాబివ్వలేదు. కేంద్రంలో పునర్వ్యవస్థీకరణ గురించి అంత పెద్ద వదంతి వుండగా, ఏదో కొద్దో గొప్పో అలాంటిది ఇక్కడ కూడా వుండకపోదన్నారు.

రాజధాని మురికివాడలలో పేదపిల్లల ఆరోగ్యపరీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21 : వైద్యారోగ్య శాఖామంత్రి శ్రీ కోదాటి రాజమల్లు ఇవాళ దోమలగూడాలో రెండు మురికివాడల సందర్శించి దాదాపు రెండువేల మంది బాల, బాలుర ఆరోగ్య స్థితిని వైద్యుల చేత పరీక్ష చేయించే ఉద్యమానికి నేతృత్వం వహించారు.

ఈ పరీక్షా శిబిర నిర్వహణ సంరంభంలో ప్రభుత్వ వైద్యులు, ఇతర వైద్యులు గూడా పాల్గొన్నారు.

ఆరాగే ఆయన తిరుమలగిరి, బోలారములలో శ్వాసకోశ్వ అధ్యయన పథకాలు రెండు ముషీరాబాదులో జరిగిన ఆరోగ్య పరీక్షా ఉద్యమంలో పాల్గొన్నారు. అక్కడ గూడా దాదాపు రెండు వేల మంది పిల్లల ఆరోగ్యాన్ని పరీక్షించి చికిత్స జరిపించారు. మంగళవారం గూడా మరికొన్ని ప్రాంతాల్లో ఈ ఉద్యమం జరుగుతుందని ఆయన చెప్పారు.

జస్లోక్ ఆసుపత్రిలో స్వచ్ఛందంగానేచేరాను-జె.పి.

బొంబాయి, డిసెంబరు 21: ఇక్కడ జాస్లోక్ ఆసుపత్రిలో తమ కివ్వబడుతున్న చికిత్స, ఇతర సదుపాయాల విషయంలో ఎవరూ వివిధమయిన ఆందోళనకు గురి కానవసరం లేదని శ్రీ జయప్రకాశ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో ఆసుపత్రి నుంచి కొంతవద్ద వున్న తమ సోదరుని ఇంటికి వెడతానని అందులో పేర్కొన్నారు.

"జాస్లోక్ ఆసుపత్రి ఒకవిధంగా నా ఆసుపత్రి అనే నా భావం. అందుకే నేనే స్వచ్ఛందంగా ఇక్కడ చికిత్సకై చేరాను. ఈ ఆసుపత్రికి నేను పోషకుడను. నా ఆరోగ్యం బాగుండి వుంటే నన్ను దీనికి అధ్యక్షులుగా వుండమని పత్రికి చేసేవారు. దీని వ్యవస్థాపకులు సేఠ్ లోకుమల్ చత్రాయ్ నేను దీనికి అధ్యక్షుడుగా వుండాలని ఎంతోకోరుకునేవారు. కాని పిలిచినా వుంటూ వచ్చినందున నాకు వీలుపడలేదు. ప్రస్తుతం చెయిర్మన్‌గావున్న సేఠ్ మధ్రాదాస్ అసోమల్ నాకు ప్రియ స్నేహితులు. ఆయన వ్యవస్థాపకులుగా నా పేరు మరది. కనుకనే నాకు ఈ ఆసుపత్రి పట్ల ఎంతో అభిమానం వున్నది. ఇక వైద్యులలో శ్రీ శాంతిలాల్ మెహతా నాకు చిరకాల మిత్రులు. మెంత్రాలజీ విభాగం అధికారి శ్రీమణి దేశంలో అగ్రశ్రేణి వైద్యులలో ఒకరు. గుండెజబ్బుల ప్రవీణులు శ్రీ ఏ. బి. మెహతా కూడా నాకు మిత్రులే. కాబట్టి ఎవరూ నా చికిత్స గురించి ఆందోళన చెందవలసిన పనిలేదు."

"ఆసుపత్రిలోని ఇతర వైద్యులకు, సిబ్బందికు కూడా నా కృతజ్ఞత చెప్పుకుంటున్నాను" అని వివరించారు.

జమ్ము— కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా ఆయన భార్య నేటిసాయంత్రం ఆసుపత్రిలో శ్రీ జయప్రకాశ నారాయణను కలుసుకుని పుష్పగుచ్ఛం సమర్పించారు. సుమారు 30 నిమిషాలసేపు ఆయనతో మాట్లాడారు.

ఫ్రాన్సు విదేశీ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఎస్. పెగార్డ్ ఈ నెల 17 న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నప్పటి చిత్రం.

కిరసిన్ పింపిణీ: రాష్ట్రాలకు కేంద్రం లేఖ

న్యూఢిల్లీ, డిశంబరు 21: టీటరు ధర ఒక రూపాయి 30 పైసలు మించకుండా కిరసిన్ పంపిణీ బాధ్యతను చేబట్టే విషయమై ఆలోచించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరింది.

పంపిణీదారుకు కొద్దిపాటి లాభాన్ని మాత్రము అనుమతించేందుకు వీలుగా ముఖ్యనగర సరుకుల జాబితాలో కిరసిన్‌ను కూడా చేర్చాలని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా సూచించారు.

ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖలో, యిటీవల కిరసిన్ ధర లీటరుకు 12 పైసలు పెంచిన దృష్ట్యా తామీ సూచనలు చేస్తున్నామని తెలియజేశారు.

లీటరు 1 కి రూపాయి 30 పైసల ధరలో 13 పైసలు విక్రేతలకు లాభం వుంటుందని ఆయన తెలియజేశారు.

కిరసిన్ ధర పరిస్థితిని గురించి క్రిడ్డిగా పట్టించుకోవాలని, కిరసిన్ చిల్లర ధరను దగ్గించేందుకు, గ్రామీణ ప్రాంతాలలో, కొంతవరకు పట్టణ ప్రాంతాలలోను కిరసిన్ పంపిణీని సంస్కరించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి కేంద్రానికి తెలియజేయాలని శ్రీ మాలవీయ ముఖ్యమంత్రులను కోరారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ ఎస్. సి. శుక్లా?

న్యూఢిల్లీ, డిశంబరు 21: శ్రీ శ్యామాచరన్ శుక్లా రాత్రి యిక్కడ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు. కేంద్ర మంత్రిగా నియమితులైన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీస్థానే శ్రీ శుక్లా రావచ్చునని భావించబడుతున్నది.

శ్రీ శుక్లా, మొదట కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువాను దర్శించారు.

కొత్త నాయకుణ్ణి ఎన్నుకునేందుకుగాను మధ్యప్రదేశ్ శాసన సభా కాంగ్రెస్ పార్టీ మంగళవారంనాడు భోపాల్‌లో సమావేశం అవుతున్నది.

ఏ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ అజీజ్ ఖురేషీ లూ సమావేశానికి హాజరవుతారని తెలుస్తున్నది.

తిరుపతి, డిసెంబరు 21 : శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం 1976—77 విద్యా సంవత్సరం నుంచి ఎం. టెక్. స్థానే ఒక ఏడాది ఎం. ఫిల్. డిగ్రీ కోర్సు ప్రవేశపెట్టబడుతున్నది. అకడమిక్ కవుర్సిల్ ఆవిధంగా నేడొక నిర్ణయం చేసింది.

'81 కి చమురు ఎగుమతులు: కె.డి.మాలవియా ఆశాభావం

అహ్మదాబాద్, డిశంబరు 21: 1980—81 నాటికి భారతదేశం చమురు విషయంలో స్వయంపోషకం కావటం మాత్రమే కాక చమురు ఎగుమతి గూడా చేయగలగుతుందని పెట్రోలియమ్‌శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవియా చెప్పారు.

బొంబాయి కోస్తాలో కనిపించిన చమురు గనులు —బాంబే హై— దేశానికి ఒక పెద్ద ప్రసాదం కాబోతున్నదని చమురు సహజ ఇంధన వాయువుల సంఘం ఉద్యోగులు యూనియన్ తాలి వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ మాలవియా పేర్కొన్నారు. మన అంచనా దన్నదేనీ మించి అది చమురు, గాసు సరఫరా చేయగలబ్బన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 21: ప్రస్తుత ద్రవ్య సంవత్సరం మొదటి 6 నెలలలో రైల్వేలు 10 కోట్ల 47 లక్షల 30 వేల టన్నుల సరుకును రవాణా చేశాయి.

భారత్ సహాయంతో అణుశక్తి పరిశోధన

ఇరాన్ ఆశాభావం

మదరాసు, డిశంబరు 20: శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని అభివృద్ధి పరచడంలో భారతదేశ సహకారాన్ని ఇరాన్ కోరగలదని ఆ దేశం అణుశక్తి సంస్థ అధ్యక్షుడు, ఉపప్రధాని అయిన శ్రీ అక్బర్ ఎటెమాద్ నిన్న ఇక్కడ అన్నారు. అది తమకు లభ్యం కాగలదన్న ఆశాభావం వెల్లడించారు.

ఇరాన్ అణుశక్తి సంస్థ డైరెక్టరు డా. మెహిదీ సరాబ్‌తో కలిసి ఇక్కడ నిర్మాణంలోఉన్న కల్పాకం అణువిద్యుత్ కేంద్రాన్ని దర్శించారు.

తమదేశం సూర్యశక్తిని, అణుశక్తిని అభివృద్ధిపరచడంలో ఆసక్తి కలిగి ఉన్నదని హైదరాబాదు బయలుదేరి వెళ్లేముందు విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ తెలియచేశారు. అణుశక్తి అభివృద్ధిలో స్వశక్తిమీద ఆధారపడుతున్న భారతదేశాన్ని ఆయన అభినందించారు. ఇంతకుముందు ఆయన బొంబాయిలో భాభా అణుశక్తి పరిశోధనా కేంద్రాన్ని, తారాపూర్ అణువిద్యుత్కేంద్రాన్ని చూచారు. నిన్న హైదరాబాదు వెళ్లి అక్కడి అణుఇంధన కర్మాగారాన్ని పరిశీలించారు.

నగరంలో బియ్యం మిల్లు పైదాడి

హైదరాబాదు, డిసెంబరు 21: సంపేర్ గంజి లోని శ్రీ శ్రీనివాస బియ్యం మిల్లు మీద నగర నిఘా విభాగపువారు 18వ తేదీ గురువారం దాడిచేసి, అక్కడ జరిగే అక్రమాలు కనిపెట్టి, రు. 39,331.50 విలువగల 236.25 క్వింటాళ్ల బియ్యం స్వాధీనపరుచుకున్నారు. మిల్లు మేనేజింగు భాగస్వామి బి. చంద్రయ్యను అరెస్టుచేసి కేసు నమోదు చేశారు.

నిజామాబాదుజిల్లా హన్మన్ గ్రామందగ్గర 18వ తేదీ సి.ఆర్.పి.ఎఫ్ నిఘా విభాగపు సిబ్బంది, మహారాష్ట్రకు నాలుగు గాడిదలపై గోధుమ రవాణా చేస్తున్న రు.1390 విలువగల ధాన్యం, గాడిదలను వశపరచుకుని ఒకరిని అరెస్టు చేసి కేసు బనాయించారు.

పశ్చిమ బెంగాల్ శాసన సభ్యుల సస్పెన్షన్

న్యూఢిల్లీ, డిశంబరు 21: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా సభ్యులు పశ్చిమబెంగాల్ శాసన సభ్యులు శ్రీ బిజయ్‌సింగ్ నహార్, శ్రీ కృష్ణకుమార్ శుక్లాలను అఖిల భారత కాంగ్రెస్ సంస్థ సభ్యత్వం నుంచి తాత్కాలికంగా తొలగించారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ నహార్, మాజీ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శుక్లా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొన్నట్లు ఆరోపించబడింది.

ఆర్థిక పరిస్థితి ఇప్పుడు మెరుగు: గుల్జారీలాల్ వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 21 : వ్యవసాయ రంగంలోను, పరిశ్రమలలోను ఉత్పత్తి పెరుగుదలదృష్ట్యా గత రెండుమాడు సంవత్సరాల కంటే ఇప్పుడు ఆర్థికపరిస్థితి మెరుగ్గా వున్నదని ప్రణాళికా మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ అన్నారు.

20 సూత్రాల ప్రణాళిక ప్రకటన ఫలితంగా ధరలు అదుపులోకి వచ్చాయి, అన్ని రంగాలలోను ఉత్పత్తి శాతం పెరిగింది. ఆర్థిక పరమైన క్లిష్టపరిస్థితి తొలగిపోయినందువల్ల, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలోచించడానికి అవకాశం ఏర్పడింది.

ఆర్థిక పరిస్థితి పూర్తిగా చక్కబడ్డంటే క్రింది తరగతులనుంచి పెట్టుబడి వచ్చేవిధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఎక్కువ ఉపయోగకరమైన, అందరికీ అవసరమైన వస్తూత్పత్తి పెరగాలి. పెరుగుతున్న జనాభాను, బలహీన వర్గాలను దృష్టిలో వుంచుకుని ఉత్పత్తి అధికం చేసేవాటిపై డబ్బు పెట్టుబడి పెట్టాలి. నిరుపయోగమైన వాటిపై పెట్టుబడులు పెడితే అది దుర్వినియోగం కిందే లెక్క.

న్యూఢిల్లీ, డిసెంబరు 21 : ఉల్లిపాయలు, కూరగాయల ధరలు తగ్గించి, న్యాయమయిన స్థాయిలోను, నిలకడగాను వుండేట్లు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.



పారిస్ సభలో భారత్ భూమిక: చవాన్ వివరణ

బొంబాయి, డిశంబరు 21 : ముఖ్యమైన ఆర్థిక సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు వర్ధమాన దేశాలను, అభివృద్ధి చెందిన దేశాలను ఏకం చేయడంలో పారిస్ సభలో ముఖ్యమైనచర్య తీసుకోవడం జరిగిందని విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ చెప్పారు.

ఆయన నిన్న సాయంత్రం పారిస్‌నుండి యిక్కడకు వచ్చారు. విలేకరులతో మాట్లాడుతూ, ఆర్థిక వ్యవహారాలపై, వర్ధమాన, అభివృద్ధిచెందిన దేశాల మధ్య చర్చలు జరిగేట్లు చూడటంలో భారత్ నిర్మాణాత్మకమైన, ముఖ్యమైన భూమికను నిర్వహించిందని ఆయన అన్నారు. సహకారానంలో మాత్రమే, ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం సాధ్యమవుతుందని భారత్ విశ్వసిస్తున్నారు. పారిస్ సభ ఇంధన వనరు, ముడిపదార్థాలు, అభివృద్ధి సమస్యలు, పెట్టుబడి అని త్రి చవాన్ అన్నారు.

శ్రీ పి. వి. తో స్వరణ్ చర్చలు

న్యూఢిల్లీ, డిశంబరు 21 : చండీఘర్‌లో జరుగనున్న కాంగ్రెసు సమావేశ కార్యక్రమాన్ని గురించి, విషయ నిర్ణయ సంఘాలు రూపొందించిన తీర్మానాలగురించి ఏ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావుతో కేంద్ర మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ చర్చించారు.

మంత్రి పదవినుండి తప్పుకున్న తరువాత శ్రీ స్వరణ్‌సింగ్ ఇక్కడి ఏ. ఐ. సి. సి. కార్యాలయానికి రావడం ఇదే మొదటిసారి. ఈ ఏ. ఐ. సి. సి. కార్యనిర్వహణ సభ్యులు కూడా.

కాంగ్రెసు పార్టీని పటిష్టం చేయడానికి తీసుకోదగు చర్యల గురించి, వ్యవస్థలో మార్పుల గురించి శ్రీ సింగ్, శ్రీ పి. వి. నరసింహారావులో నిష్కర్షగా చర్చలు జరిపారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలుజరిపి, దానిని ప్రజా బాహుళ్యం దాకా తీసుకెళ్లే మార్గాలను నిర్ణయించారు.

ఉపాధి ప్రోత్సాహ పథకం క్రింద మెదక్ జిల్లాలో 172 పరిశ్రమలకు సిఫార్సు

హైదరాబాదు, డిసెంబరు 21: మెదక్ జిల్లాలో ఉపాధి ప్రోత్సాహక ఉద్యమాన్ని రెండు దశలలో నవంబర్, డిశంబరు నెలలో పరిశ్రమల శాఖవారు నిర్వహిస్తున్నారు. వీటిని ముఖ్యంగా ఉపాధి కేంద్రాలలో నిర్వహించడం జరుగుతోంది.

ఈ ఉద్యమకాలంలో లఘు పరిశ్రమల ఏర్పాటు, నిర్వహణ కేంద్రాలు వ్యాపార కేంద్రాల నెలకొల్పడం ద్వారా విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం క్రింద బాంకులు, ఇతర ఆర్థిక సహాయ సంస్థలు ఈ పథకాలకు 80 శాతం పెట్టుబడి భర్తు బుణంగా సమకూరుస్తున్నాయి. మిగతా 20 శాతాన్ని పరిశ్రమలశాఖ, అభ్యర్థి చెరిసగం భరిస్తారు.

సాధారణిక దశలో సంగారెడ్డి డిప్యూటీ అభివృద్ధి అధికారి, సాంకేతికాధికారులు ఐ. టి. ఐ. ప్రిన్సిపాలు, స్థానిక బాంకుల మేనేజర్లు కలిసి పటాంచెరువు, సంగారెడ్డి, జహీరాబాదు, నారాయణఖేడ్, జోగిపేట, సదాశివపేట, సిద్దిపేట సందర్శించి 172 మంది ఆవుత్సాహక పారిశ్రామికుల పట్టికలయారు చేసి, వారికి అనువైన పరిశ్రమలు సిఫార్సు చేశారు.

డిసెంబరు 11 నుండి 16 వరకు జరిగిన రెండవదైన చివరిదశలో హైదరాబాదులోని పరిశ్రమలశాఖ ప్రాంతీయ అభివృద్ధి అధికారి నాయకత్వంలో లఘు పరిశ్రమల శాఖవారు, స్టేట్ బాంకు ఆఫ్ హైదరాబాదు వారు ఉత్పత్తి కేంద్రాలను సందర్శించి, అభ్యర్థులతో ఇంటర్వ్యూ జరిపి రు. 28 లక్షల పెట్టుబడితో 104 పథకాలను అమోదించినా వీటిలో చిన్నతరహా పరిశ్రమలు చాలా ఉన్నాయి. 480 మందికి ఉపాధి లభిస్తుంది. ఇంతకు ముందే ఈజిల్లాలో రు. 13 లక్షల ఖర్చుతో నూరు పరిశ్రమలకు యూనిట్లు ఏర్పాటయినాయి. వాటిలో 325 మందికి ఉపాధి కల్పించారు.

పాక్ ప్రభుత్వంపై అస్గర్‌ఖాన్ ఆరోపణ

కరాచీ, డిసెంబరు 21: సాయుధదళాల జోక్యం చేసుకునేందుకు వీలుకల్పించేరాజ్యాంగ పాకిస్తాన్ ప్రభుత్వం సిద్ధిస్తోందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ అస్గర్ ఖాన్ ఆరోపించారు.

శ్రీ అస్గర్‌ఖాన్ ఒకప్పుడు పాకిస్తాన్ వైమానిక దళాధిపతి. సాయుధ దళాల ప్రభుత్వాన్ని పడగొట్టటం తమకు యిష్టం కాదన్నారు. పాకిస్తాన్‌లో క్రమశిక్షణను ప్రభుత్వం పాడు చేస్తోందనీ, రాజకీయ సమావేశాలు సైనికులను మస్తీ దుస్తులలో పంపిస్తోందనీ ఆయన అన్నారు.


రోడ్లోల్లో రోడ్లో శివాజీగణేశన్ భయంకరదొంతరులుగా శివాజీగణేశన్ మంచి అన్నయ్యగా శివాజీగణేశన్ పారిపోయినభైనీగా శివాజీ

టెండరు నోటీసు

ఎశాఖపట్నం పోర్టు గోడౌన్స్ వద్ద ఉన్నటువంటి, ఒక పర్యాయం ఉపయోగించి పట్టి, 1,50,000ం పంచదార ఖాళీ గోనె సంచులను యుధాలభష్టిలో విక్రయించుటకు ఇండియన్ షుగర్ ఇండస్ట్రీ ఎక్స్‌పోర్టు కార్పొరేషన్ లిమిటెడ్, న్యూఢిల్లీ తరపున వీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ఆసక్తిగల టెండరు యొక్క షరతులు నిబంధనలకు లోబడి నిర్ణీత ఫారములలో బాలు చేయవలెను. ఈ ఫారములు మా మండి ఉచితంగా పొందవచ్చును. సదరు టెండరు ఆఫర్లు మూకు ఈ క్రింది చిరునామాకు టెండరులో కోరినవిధంగా 9జనవరి 1976 శుక్రవారంలోగా దాఖలు చేయవలెను.

పారీ & కో లిమిటెడ్,
30-9-3/1, రంగలోడ్,
దాబాగార్డెన్స్,
విశాఖపట్నం—530004.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

(అర్బన్ లైసెన్స్ అండ్ టెక్స్ సెక్షన్)

నోటిఫికేషన్

ఇందులకు యీవన్మందికి తెలియపరుచునదేమనగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌వారు, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్సు చట్టము 1955 (చట్టం 2 ఆఫ్ 1956 యొక్క 588 వ సెక్షన్ సబ్—సెక్షన్ 1 యొక్క నిబంధన క్రింద, ప్రభుత్వమువారిచే జి. ఒ. ఎం. ఎస్. నెం.288 ఎం. ఏ. తేది 4—7—1973 (పకారము మంజూరై, ఆంధ్రప్రదేశ్ గజెట్ నెం. 43 తేది 28—12—1972 నందు నోటిఫై చేయబడిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టమునందలి 521వ సెక్షన్(పకారము యేదైనా (ప్రిమిసెస్ ఉపయోగింపబడుచున్నప్పుడు సదరు (ప్రిమిసెస్ కంట్రోలు మరియు సూపర్‌విషన్‌కు లైసెన్సు జారీ చేయుటకు సంబంధించిన 3 (బి)-బైలాస్ మరియు 3 (సి) బైలాస్‌కు యీ క్రింది సవరణలు ఆలోచనకు తీసికొనదలచియున్నదని తెలియపర్చదమైనది.

బైలా-3 (బి) కి సవరణ:

లైసెన్సు రీన్యూచేయుటకు దరఖాస్తు, లోగడ సదరు లైసెన్సు రద్దు కాబడుటకు 30 దినములు ముందుగా పెట్టుటకుబడులు యున్నపుడు లోగడ లైసెన్సు అంతమైన తేదీ లగాయతు 30 దినములలోగా దాఖలు చేయవచ్చును.

బైలా-3 (సి) కి సవరణ:

(ప్రిమిసెస్ స్వంతదారులైన యెడల (ప్రాపర్టీ టాక్సు పర్తిఫికేటు మరియు అప్పిడిక్సు "డి" లోని ఫారము లో (ప్రొపెషనల్ టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటున్నూ, అద్దెకుండు వారైనయెడల, (ప్రొఫెషనల్‌టాక్సు క్లియరెన్సు మాత్రమున్నూ, తమకు సంబంధించిన సర్కిల్ ఆఫీసుయొక్క అసిస్టెంటు అసెసర్ అండ్ కలెక్టర్‌నుండి పొంది దాఖలు చేయవలెను.

పైన తెలుపబడిన సవరణలకు సంబంధించి యెట్టి ఆక్షేపణలు లేక సలహాలు గలవారు తమ ఉత్తరములను స్పెషల్ ఆఫీసరు మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారికి, యీ నోటీసు (ప్రకటించిన తేదీ లగాయతు ఆరు వారములలోగా దాఖలు చేసికొనవలెను. సదరు గడువుదాటిన తరువాత దాఖలగు ఆక్షేపణలుగాని సలహాలుగాని ఆలోచనకు తీసికొనబడవు.

స్పెషల్ ఆఫీసరు,
మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

సాగర్ కమాండ్ ఏరియా అభివృద్ధి సంస్థ: శాసనం చేయాలని ప్రభుత్వ యోచన

నల్గొండ, డిశంబరు 20: నాగార్జునసాగర్ (ప్రాజెక్టుకింద (గామ స్థాయిలో భూమిని అభివృద్ధి చేసేందుకు కమాండ్ ఏరియా డెవలప్‌మెంటు అథారిటీ పేర్ల యిట శాసనం చేసే నిమిత్తం (ప్రభుత్వం యోచిస్తున్నదని రోడ్లు, భవనాలశాఖమంత్రి శ్రీ జువ్వాడి చంద్రశేఖర్ రావు చెప్పారు. నాగార్జునసాగర్ జలాశయపు కమాండ్‌ఏరియా డెవలప్‌మెంటు అథారిటీ సమావేశానికి అధ్యక్షత యిక్కడ అధ్యక్షత వహించారు.

పైప్రస్తావనలు, సర్దుబాటు (పకారం సిబ్బంది. పరిపాలన పాకర్యాలు పంటల క్రమబద్ధీకరణ, కమ్యూనికేషనులు అభివృద్ధి ద్వారా మార్కెటింగ్ పాకర్యాలు ఏర్పాటు యీ రాష్ట్రశాసనం క్రింద కు ప్రయత్నిస్తారు. త్రులో (సంబంధిత్యాను సమాయంగారు కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు. సంబంధిత పెయిన్‌పుడు మార్గదర్శి ప్రస్తు రెవిషను, లేక మినహాయింపు యివ్వడానికి అధికారులు అధికారాలు ఉన్నాయన్నారు.

భరిగేసు నీటిని సద్వినియోగంతో ఎక్కువగా ఉపయోగంలోకి తేవడానికి కంట్రోలు స్ట్రక్చరులు నిర్మాణం జరుగాలని కోస్తా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిమంత్రి శ్రీ ఆనం జయప్రకాశ్ చెప్పారు. నాగార్జునసాగర్ ఆయకట్టును తిరిగి లోకార్పణ్ణ చేయవలసిన అవసరాన్ని ఆయన వివరించారు.

బుడాలు సంజూరు చేయడంలోగల సాధకబాధకాలను జిల్లా సహకార సెంట్రల్ బాంకు చైర్మెను శ్రీ పుత్తుంబాక శ్రీరాములు వివరించారు.

కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖ సూపరింటెండింగు యింజనీరు శ్రీ సత్యనారాయణసింగు మాట్లాడుతూ (పసంత బాంకు తోడ్పాటుతో కమాండు ఏరియాలో 1568 కిలో మీటరుల రోడ్లు వెరుగు పరుస్తామన్నారు.

డి. ఆర్. ఒ. శ్రీ కె. ఎస్. శర్మ, డిప్యూటీ వ్యవసాయ ఉత్పత్తి కమిషను శ్రీ ఎం. పణీంద్రరెడ్డిను మాట్లాడారు.

ఆయకట్టును రెగ్యులరైజు చేయాలని శ్రీ ఎం. నాగిరెడ్డి అన్నారు.

కృష్ణా పడమట్లోల్లో మురుగు కాలువల వెడల్పు చేయడానికి నాగార్జునసాగర్ పాలనతోర్డు నిధులు యివ్వాలని శ్రీ నగిడ కోటయ్య ఎం. ఎల్. ఏ. కోరారు.

ఆయకట్టు రోడ్డుల నిర్మాణానికి (ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని శాసన సభ్యుడు శ్రీ ఎం. కృష్ణారెడ్డి అన్నారు.

రోడ్లు అభివృద్ధికి రు. 15 కోట్లతో బృహత్ప్రణాళిక అమలు పరస్తారని మంత్రి శ్రీ వెంకట్రావు అన్నారు.

పారిభాషిక పదాల సేకరణ: విద్యార్థులకు శ్రీ వావిలాల సూచన

(ఆంధ్రపత్రిక (పతినిధి)

గుంటూరు, డిసెంబరు 20: విద్యార్థులు తమ తమ (ప్రాంతాలకు వ్యావహారికభాషిక పదాలను సేకరించి తెలుగుభాషను సమగ్రపరం చెయ్యాలని అధికారభాషా సంఘం అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇక్కడ ఉద్బోధించారు.

గుంటూరు హిందూ కాలేజ సిల్వర్ జుబిలీ ఆడిటోరియమ్ నిర్వహించిన జవహర్‌లాల్ నెహ్రూ శతజయంతి ఉత్సవాలలో విద్యార్థులకు ఆయన (పసంగిస్తూ, ఇతర భాషలవారు తమ భాషలోని పదాలను ఎలా సేకరించి వాడుతున్నారో, అదే విధంగా తెలుగులో రాసేటప్పుడు ఎట్లా వాడాలో, ఇది భాషా జ్ఞానం సంపూర్ణంగా లేకపోవడంవల్ల వచ్చిన సమస్యలని ఆయన అన్నారు. (గామీణ (ప్రజలలో సామాన్యజనంలో బోర్లదంత పదజాలం పుంటుని, దాని వెలికితీసుకుని వచ్చి వాడుకుంటే తెలుగుభాషకు రాణిస్తారు.

మొదట మాట్లాడిన మేయర్, తర్వాత పర భాషాసేవ అన్నది పుస్తకాలు కావాలన్నారు.

అంతకుముందు శ్రీ వావిలాల, (శ్రీ ఎస్. మూర్తి, వెంకటేశం చేసిన "ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో అన్య భాషల్లో" గ్రంథాన్ని ఆవిష్కరించారు.

సభా (ప్రారంభంలో అమరజీవి పొట్టి శ్రీరాములు సంస్మరణార్థం ఒక నిమిషం మౌన పాటించబడింది.

సభకు హిందూకళాశాల ప్రిన్సిపల్ శ్రీ జి. ఎస్. శర్మ అధ్యక్షత వహించారు.

బహుముఖ (ప్రజ్ఞాశాలి అంబేద్కర్ డాక్టర్ కె. ఆనందరావును సభలో సత్కరించారు.

రాష్ట్రం మొత్తంమీద 37 కళాశాలల విద్యార్థులు ఈ ఇంగ్లీషు, తెలుగు భాషల పక్షపాత్ర పోటీలో పాల్గొన్నారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి శుభసందేశాలను శ్రీ కె. రామయ్యశర్మ చదివారు.

కావలి సమితిలో ముఖ్యమంత్రి చిత్రపటం

కావలి, డిసెంబరు 20: ముఖ్యమంత్రిగా శ్రీ జలగం వెంగళరావు రెండు సంవత్సరాల కాలం పూర్తిచేసిన సందర్భంగా కావలిలో సమావేశం జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ కె. యానాదిరెడ్డి ముఖ్యమంత్రి సేవలను (ప్రశంసించారు.

సమితి కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఎల్ బడ్డి (శ్రీ ఇ. వరదారెడ్డి ఆవిష్కరించారు.

శ్రీయుతులు టి. యల్లమందారెడ్డి కె. గోపాలరెడ్డి, సి. రంగయ్య, డాక్టరు సి. ఎల్. ఎన్. రెడ్డి, టి. సుబ్బయ్యలు, మాట్లాడారు.

తాలూకా పౌర సంబంధాల అధికారి శ్రీ వై. వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

క్రికెట్ పోటీలో ఆడే వెంకటేశ్వర జట్టు

సికింద్రాబాద్, డిశంబరు 21: డిశంబరు 27, 28 తేదీలలో హైదరాబాదులో జరగనున్న ఆంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంటులో నాగార్జున విశ్వవిద్యాలయం జట్టులో ఆడే శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ జట్టుకు వైద్య కళాశాల విద్యార్థి (శ్రీ దీన బంధు కెప్టెన్‌గా ఉంటారు. ఈ జట్టులోని ఇతర సభ్యులు వైస్‌కెప్టెన్—(శ్రీ లక్ష్మీ వాడ్; (శ్రీయుతులు సతీష్‌కుమార్ రెడ్డి, గోపాలకృష్ణ (వీరు ఎఫ్ఎవిద్యాలయ ఇంజనీరింగు కళాశాల, ఏరపలి, విద్యార్థులు, కృష్ణకుమార్, పారంగదాద్ (కర్నూలు వైద్యకళాశాల), (శీకాంత్, రవికుమార్ (అనంతపురం (పభుత్వ కళాశాల), రామకృష్ణారెడ్డి, భక్తి, (ప్రసాదరెడ్డి, రవితేజ కుమార్ (ఎస్. వి. ఆర్ట్స్ కళాశాల, తిరుపతి), ఫైజల్ (నిజామాబాద్ కళాశాల), శేషగిరి, అనంత్ కుమార్ (తిరుపతి ఎస్. వి. విశ్వవిద్యాలయ కళాశాల) స్టాండ్‌బై—ఉమాశంకర్ (తిరుపతి ఎస్. వి. ఆర్ట్స్ కళాశాల), వై. వి. (ప్రసాద్ (అనంతపురం కళాశాల). ఎస్. వి. ఇంజనీరింగు కళాశాల, తిరుపతి ఫిజికల్ డైరక్టరు డాక్టర్ జయకుమార్ ఈ జట్టుకు మేనేజరు. (స్వ.వి.)

చక్రవర్తి స్టార్ థియేటర్ ద్వితీయ వార్షికోత్సవం

హైదరాబాదు, డిసెంబరు 21:— ఆదుర్తి 54వ జయంతి పురస్కరించుకుని నేడు మంగళవారం చక్రవర్తి స్టార్ థియేటర్ ద్వితీయ వార్షికోత్సవం రవీంద్రభారతిలో జరిగింది. సమాచారశాఖమంత్రి శ్రీ కె.వి.కేశవులు అధ్యక్షత వహించారు. చలనచిత్ర నిర్మాత శ్రీ సత్యగాత్మ (ప్రధాన అతిథిగా వచ్చి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

నిర్మాత కుమారి జయసుధ ఆదుర్తి సంస్మరణ సంచికను నిర్మాతలు చేశారు. నటుడు సుబ్బుడి వెంకటేశ్వరరావు ఆదుర్తి తొలి పర్వచిత్రం ఆస్వరించారు. శ్రీయుతులు సత్యానంద్, గోపి, జోస్‌పాల్, బి. వి. వి. శాండిల్య కీ. శే. ఆదుర్తి (పసిద్ధుల (ప్రశంసిస్తూ మాట్లాడారు.

(ప్రారంభంలో చక్రవర్తి ఆర్ట్ థియేటరు అధ్యక్షుడు సౌగతం పలికారు. కార్యదర్శి (శ్రీ ఎం. వి. రమణ నివేదిక సమర్పించి, శ్రీ ఆదుర్తి పేరిట యేటా నాటక పోటీలు నిర్వహిస్తామని (ప్రకటించారు.

తుదిపరి పోస్ట్ (పధానమైన 'పుట్' అనే నాటకం (ప్రదర్శించారు. శ్రీ డి. (పభాకర్ వందన సమర్పణతో సభ ముగిసింది.

నిజామాబాదులో డా. అంబేద్కర్ 19 వర్ధంతి సభలో (శ్రీ పి. వి. రాజ మాట్లాడు (పసంగించారు. (శ్రీ జి. శంకరన్ అధ్యక్షత వహించారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

విజయవాడ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ ఆర్. పీతారామారావు హైదరాబాద్ డివిజన్ 2 అసిస్టెంట్ కమిషనర్‌గా, (పతాపరెడ్డి ఉప అసిస్టెంట్ కమిషనర్‌గాను నియమించబడ్డారు.

సూర్యాపేట డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ బి. తిరుపతిరెడ్డి హైదరాబాద్ (ప్రత్యేక పోలీస్ విభాగ అసిస్టెంట్ కమిషనరుగాను, సహాయ కమిషనర్‌గా పి. రామచంద్రారెడ్డి నియమించబడ్డారు.

పురపాలకసంఘ నిర్వహణ కార్యాలయ సూపరింటెండెంట్ తెరెమెయ్య పురపాలక కార్యాలయ అధికారిగా నియుక్తులయ్యారు.

పురపాలకసంఘ కార్యాలయ సూపరింటెండెంట్ కె. సుబ్బారావు రాష్ట్ర గృహ నిర్మాణ బోర్డు తాత్కాలిక అసిస్టెంట్ సెక్రటరీగా నియమించబడ్డారు.

సంగారెడ్డి పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి కె. శ్రీరాములు హైదరాబాద్ పురపాలకసంఘ తాత్కాలిక కమిషనర్, వాల్యుయేషన్ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు.

పురపాలకసంఘ కార్యాలయ సూపరింటెండెంట్ హరిప్రసాద్ హైదరాబాద్ పురపాలకసంఘ తాత్కాలిక వాల్యుయేషన్ అధికారిగా నియుక్తులయ్యారు.

విజయవాడ పురపాలకసంఘ కార్యాలయ సూపరింటెండెంట్ టి. లక్ష్మీనారాయణ తెనాలి పురపాలక సంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

కర్నూలు పురపాలక సంఘ కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. డి. రామచంద్రరావు నగర సంఘం డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

బోగోలి పురపాలకసంఘ కమిషనర్ జి. పద్మనాభరావు విశాఖపట్టణం పురపాలక సంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా వ్యవహరిస్తారు.

కొవ్వూరు పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి వి. వి. కృష్ణయ్య చిత్తూర్ పురపాలక సంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియుక్తులయ్యారు.

పార్వతీపురం పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి బి. ఎస్. వి. (ప్రసాదరావు హిందూపూర్ పురపాలకసంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారిగా నియమింపబడ్డారు.

పెద్దాపురం పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి ఎల్. వెంకటేశ్వరరావు నందన పల్లి పురపాలక సంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారిగా నియుక్తులయ్యారు.

సహాయ అధికారి వి. యస్. డేవర్‌సు బదిలీ చేశారు.

నడదవోలు పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి ఎస్. సి. సాంబశివనాయుడు తాడిపత్రి పురపాలకసంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారి పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు.

మండపేట పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి (రక్షణ పాంట తున్న) ఎస్.ఎస్. శర్మ గుంటూరు పురపాలకసంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

భీమునిపట్నం పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి డి. జయరామ్‌జెట్టి (పొద్దుటూరు పురపాలకసంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారిగా నియుక్తులయ్యారు.

రాయదుర్గ పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి సి. సత్యన్నారాయణ తిరుపతి తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

అమలాపురం పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి కాకినాడ పురపాలకసంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా వ్యవహరిస్తారు.

పామర్రు పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి బి. ఎస్. వి. (ప్రసాదరావు హిందూపూర్ పురపాలకసంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారిగా నియమింపబడ్డారు.

పెద్దాపురం పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి ఎల్. వెంకటేశ్వరరావు నందన పల్లి పురపాలక సంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారిగా నియుక్తులయ్యారు.

సహాయ అధికారి వి. యస్. డేవర్‌సు బదిలీ చేశారు.

నడదవోలు పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి ఎస్. సి. సాంబశివనాయుడు తాడిపత్రి పురపాలకసంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారి పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు.

మండపేట పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి (రక్షణ పాంట తున్న) ఎస్.ఎస్. శర్మ గుంటూరు పురపాలకసంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

భీమునిపట్నం పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి డి. జయరామ్‌జెట్టి (పొద్దుటూరు పురపాలకసంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారిగా నియుక్తులయ్యారు.

రాయదుర్గ పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి సి. సత్యన్నారాయణ తిరుపతి తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

అమలాపురం పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి కాకినాడ పురపాలకసంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా వ్యవహరిస్తారు.

కావలి పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి బి. గురుస్వామి నాయుడు నెల్లూరు పురపాలకసంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

సాలూరు పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి డి. శ్రీనివాసరావు పట్నాయక్‌సు అనంతపూర్ పురపాలకసంఘ డిప్యూటీ కమిషనర్‌గా నియమించారు.

విశాఖపట్టణ పురపాలక సంఘ మేనేజర్ జి. రామారావు పట్టణ పురపాలకసంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

తిరుపతి పురపాలకసంఘ మేనేజర్ ఎం. సోబయ్య నగర పురపాలక సంఘ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు.

రాజమండ్రి పురపాలకసంఘం మేనేజర్ పి. రాజగోపాలరావు రాజమండ్రి తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా వ్యవహరిస్తారు.

జనగాం పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి ఆర్. సూర్యనారాయణ, సికింద్రాబాద్ డివిజన్ తాత్కాలిక అసిస్టెంట్ కలెక్టర్‌గా నియమింపబడ్డారు.

కాగజనగర్ పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి సటరాజన్ వరంగల్ పురపాలక సంఘం తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

నారాయణపేట పురపాలకసంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి (క్షణ పాంటతున్న) ఎస్. సాయిరంగారావు వరంగల్ తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

వి. యస్. దేవసు వరంగల్ పురపాలక డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ చేశారు.

హైదరాబాద్ పురపాలకసంఘ కార్యాలయ నిర్వహణాధికారి కృష్ణాచారి నగర సంఘ తాత్కాలిక వాల్యుయేషన్ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు.

బోధన్ పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి టి. లక్ష్మణరావు అదిలాబాద్ పురపాలక సంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారిగా నియుక్తులయ్యారు.

సదాశివపేట పురపాలక సంఘ కమిషనర్, (ప్రత్యేకాధికారి మాబీసింగ్ ఇమ్మం పురపాలక సంఘ తాత్కాలిక కమిషనర్, (ప్రత్యేకాధికారిగా నియమింపబడ్డారు.

భైంసా పురపాలకసంఘం కమిషనర్, (ప్రత్యేకాధికారి మహమ్మద్‌అలీ హైదరాబాద్ తాత్కాలిక వాల్యుయేషన్ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు.

గుంటూరు కమ్యూనియల్ టాక్సు అసిస్టెంట్ కమిషనర్ బి. పద్మరాజును విజయవాడకు బదిలీ చేశారు.

కర్నూలు అసిస్టెంట్ కమిషనర్(అస్సెస్స్) సుంచి ఎస్‌పోస్ట్‌మెంటుకు తరలించారు.

హైదరాబాద్ (ఆడిట్) అసిస్టెంట్ కమిషనర్ కె. వి. ఆంజనేయులు విశాఖపట్టణము (ఎస్‌ఫోర్స్‌మెంట్) అసిస్టెంట్ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

హైదరాబాదు అసిస్టెంట్ కమిషనర్ (ఎస్‌ఫోర్స్‌మెంట్) వరంగల్ (అస్సెస్స్) ఎ. కమిషనర్‌గా నియుక్తులయ్యారు.

హైదరాబాదు 11 (అస్సెస్స్) అసిస్టెంట్ కమిషనర్ హైదరాబాద్‌కు తరలించారు.

నెల్లూరు కమర్షియల్ (ప్రత్యేక టాక్సు అధికారి డి. సుబ్బరాజు, అసిస్టెంట్ కమిషనర్ (ఆడిట్) ఎస్.శ్రీరామమూర్తి నిరుపతికి అదే హోదాలో బదిలీ చేశారు.

మహబూబ్‌నగర్ కమ్యూనియల్ టాక్స్ అధికారి పి. ఏ. యస్. వరదాచారి వికారాబాద్ అదనపు కమర్షియల్ టాక్స్ అధికారిగా నియమింపబడ్డారు.

ఖమ్మం కలెక్టర్ పి. ఎ. కె. లక్ష్మీనారాయణ అసిస్టెంట్ కార్యదర్శి (పెన్షన్లు) గా నియుక్తులయ్యారు. నారాయణరెడ్డి తరలించబడ్డారు.

నాగార్జునసాగర్ (ప్రాజెక్టు నిర్వహణాధికారి ఎ. రాజారెడ్డి సర్వారావుపేటమండి ఖమ్మం కలెక్టర్‌గు సబాధారుగా నియమింపబడ్డారు.

నెల్లూరు కమ్యూనియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ పి. సి. ఫరూక్, ఐ.ఎ.ఎస్.ను అదే హోదాలో తిరుపతికి బదిలీ చేశారు.

గుంటూరు కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ ఎ. ఎస్. తిరాన్ ఐ. పి. ఎస్. విజయవాడకు అదే హోదాలో నియమింపబడ్డారు.

మంత్రులపర్యటనలు

చిన్న తరహా నీటి పారుదల శాఖామంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి డిసెంబర్ 25 న హైదరాబాదునుంచి ఈపూరు గ్రామం వెళ్తారు. అక్కడ ఆనికట్టు (పైరులు సమావేశంలో పాల్గొంటారు. అయన అదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

పి. డబ్ల్యు. డి. శాఖామంత్రి పర్యటన

పి. డబ్ల్యు. డి. శాఖామంత్రి శ్రీ చుక్కా రామయ్య డిసెంబర్ 22 న ముఖ్యమంత్రితోపాటు ఖమ్మంలో జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. తరువాత మూడు నియోజకవర్గాలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొంటారు. తరువాత భద్రాచలం కొత్తగూడెం లకు వెళ్తారు. పరిసరాలలోని ముఖ్యమంత్రితోపాటు కాలేజ్ కార్యక్రమాలలో పాల్గొంటారు. తరువాత పరిసరాల శంకుస్థాపన, జిల్లేరులో అభ్యర్థనలు ఇవ్వడం (ప్రసంగోత్సవం కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆ తరువాత కల్లూరులో ఆదివాసుల భవనాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ బహిరంగసభలో (ప్రసంగిస్తారు. తరువాత విజయవాడ వెళ్తారు. డిసెంబరు 24 న లక్షపేడ స్థానికంగా ఏర్పాటయ్యే కార్యక్రమాలలో పాల్గొంటారు. తరువాత కీ. శే. కాదాని వెంకటరత్నం తృతీయ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. అయన అదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

పి. డబ్ల్యు. డి. శాఖామంత్రి పర్యటన

పి. డబ్ల్యు. డి. శాఖామంత్రి శ్రీ చుక్కా రామయ్య డిసెంబర్ 22 న ముఖ్యమంత్రితోపాటు ఖమ్మంలో జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. తరువాత మూడు నియోజకవర్గాలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొంటారు. తరువాత భద్రాచలం కొత్తగూడెం లకు వెళ్తారు. పరిసరాలలోని ముఖ్యమంత్రితోపాటు కాలేజ్ కార్యక్రమాలలో పాల్గొంటారు. తరువాత పరిసరాల శంకుస్థాపన, జిల్లేరులో అభ్యర్థనలు ఇవ్వడం (ప్రసంగోత్సవం కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆ తరువాత కల్లూరులో ఆదివాసుల భవనాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ బహిరంగసభలో (ప్రసంగిస్తారు. తరువాత విజయవాడ వెళ్తారు. డిసెంబరు 24 న లక్షపేడ స్థానికంగా ఏర్పాటయ్యే కార్యక్రమాలలో పాల్గొంటారు. తరువాత కీ. శే. కాదాని వెంకటరత్నం తృతీయ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. అయన అదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

రైళ్ల రాకపోకలు

హైదరాబాదు

	పోక	రాక
ఫస్ట్ హైదరాబాద్ పసింజరు	5.50	18.50
విజయవాడ పసింజర్	6.15	22.05
రాయచూర్ పసింజర్	8.25	10.45
నాగపూర్ పసింజర్	9.15	17.10
మద్రాసు ఎక్స్‌ప్రెస్	16.15	8.30
విజయవాడ పసింజర్	17.15	10.05
పూనే పసింజర్	18.25	19.50
గోదావరి ఎక్స్‌ప్రెస్	19.15	7.20
దక్షిణ ఎక్స్‌ప్రెస్	20.10	6.55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	21.20	5.18
ఫస్ట్ హైదరాబాద్ పసింజరు	23.00	9.50

సికింద్రాబాదు

బ్రాడ్‌గేజి	పోక	రాక
కృష్ణా ఎక్స్‌ప్రెస్	6.50	19.50
విజయవాడ పసింజర్	7.25	20.20
రాయచూర్ పసింజర్	7.40	11.35
జయంతి జనతా	9.10	13.20
	(మంగళ, శని.)	(సోమ, శుక్ర.)
నాగపూర్ పసింజర్	10.15	16.05
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	13.55	12.50
మద్రాసు ఎక్స్‌ప్రెస్	17.00	7.35
పూనే పసింజర్	17.35	21.30
విజయవాడ పసింజరు	18.10	9.15
గోదావరి ఎక్స్‌ప్రెస్	19.45	6.30
బొంబాయి ఎక్స్‌ప్రెస్	20.40	6.05
దక్షిణ ఎక్స్‌ప్రెస్	20.55	6.00
ఫస్ట్ హైదరాబాద్ ప.	22.00	10.50

మీటరుగేజి

	పోక	రాక
బోడాచలం పసింజర్	6.10	20.40
మన్మాడ్ పసింజర్	6.20	21.55
మహబూబ్‌నగర్ ప.	8.50	18.10
నిజామాబాదు పసిం	10.40	15.15
వెంకటాద్రిఎక్స్‌ప్రెస్	15.35	11.30
అజ్మీర్ పసింజరు	15.50	11.25
అజంతా ఎక్స్‌ప్రెస్	20.15	10.35
మన్మాడ్ పసింజరు	21.40	5.05
తెలంగాణా ఎక్స్‌ప్రెస్	22.15	5.20

కాచిగూడ

	పోక	రాక
మన్మాడ్ పసింజర్	5.40	22.45
బోడాచలం పసింజర్	6.29	19.55
మహబూబ్‌నగర్ పసింజరు	9.18	17.38
అజ్మీర్ పసింజరు	15.10	12.05
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	15.52	11.00
కర్నూలు పసింజరు	16.40	9.45
అజంతా ఎక్స్‌ప్రెస్	19.35	11.15
మన్మాడ్ పసింజరు	20.55	5.45
తెలంగాణా ఎక్స్‌ప్రెస్	22.43	4.40

ఆకాశవాణి

సోమవారం డిసెంబర్ 22

హైదరాబాద్—ఎ

ఉ. 6.00 వందేమాతరం 6.10 ఎస్. ఎస్. రాజశేఖరం కృతులు 6.55 చైతన్య రథం 7.00 జంత్ర సమ్మేళనం 7.15 జానపద గేయాలు 7.30 చిత్రసీమ 8.20 (ప్రాం. వార్తలు 8.25 జిల్లా సమాచార లేఖ 8.30 క్లారినెట్.

మ. 11.45 ఉ. పాఠశాలలకు 12.05 గానం 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రసీమ

జూన్‌లోగా 20 అంశాల కార్యక్రమం అమలు: భాట్టం

విజయనగరం, డిసెంబరు 21: ఈ సంవత్సరాంతంలోగా పేదలకు నివాసస్థలాల పంపిణీనిమిత్తం పదికోట్ల రూపాయలు కేటాయించబడ్డాయని, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి శ్రీ భాట్టం శ్రీరాములూరి నిన్నరాత్రి చెప్పారు.

ఇక్కడకు 40 కిలోమీటర్ల దూరాన వున్న లక్కవరపుకోటలో, ప్రధాన 20అంశాల ఆర్థిక కార్యక్రమాని పబ్లిక్ ప్రకటించే నిమిత్తం హరిజనులు, గిరిజనులు, యితర వెనుకబడిన తరగతుల ఆధ్వర్యాన జరిగిన సెమీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఈ సమస్యల పరిష్కారంలోనే నాలుగు లక్షల పట్టాలు యివ్వాలని ప్రభుత్వం నిశ్చయించిందని అయన తెలిపారు.

అత్యవసర పరిస్థితి విధింపునకు దారి తీసినపరిస్థితులు, అతర్యాతకలిగిన సన్నివేశాలను వివరిస్తూ పేదలు, దళితవర్గాల స్థితిగతులను బాగు చేయాలని, కులవారు, లేదివారి మధ్య వ్యత్యాసాలు తొలగించాలని ప్రధాని పట్టుదలతో వున్నారని మంత్రి చెప్పారు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం జూన్ నెలాఖరులోగా పూర్తిగా అమలు పర్చబడుతుందని అయన చెప్పారు. ప్రగతి మార్గానికి అవరోధాలు కల్పిస్తున్నవారిపై ఒక కమ్యునిస్టేతరుడు నిలదీయని ఆయన ప్రజలను కోరారు.

వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. బి. అప్పారావు మాట్లాడుతూ చిన్నరైతుల నుంచి లేదిధ్యాం పనులు ఏమయినా అయితే తప్పకుండా రెవిన్యూ అధికారులు అనుసరిస్తున్న పద్ధతిని, చక్కెర ఫ్యాక్టరీలలో జరుగుతున్న అన్యాయాన్ని నిరసించారు.

మాజీశాసన సభ్యుడు శ్రీ కొల్లా అప్పల నాయుడు (సంగిస్తూ ఏట్టాల పంపిణీలో నెక్కు అవక తవకలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తేవడం చేసుకుని పరిష్కారం అయి అయి తరపాలు.

శ్రీయుతులు ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పల నాయుడు, జి.వి. రమణ విశాఖపట్నం జిల్లా రెడ్డి పి. అప్పల నరసింహం (పెందుర్తి సమితి అధ్యక్షుడు), కె. హరనాథ్ (విద్యార్థి నాయకుడు), ఎల్. సింహాద్రి (కోటనమితి అధ్యక్షుడు) ఆరాధ్యుల అప్పారావు, ఎస్. సంజీవ రావు, జి. వెంకటరావు ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత 5వందల మంది జండాలతో పెద్ద వూరేగింపు జరిగింది. జిల్లాలో యింత పెద్ద వూరేగింపు, సభ ఇంతవరకు జరుగలేదు. (స్వ.వి.)

నగర వార్తలు

దోమల నిర్మూలన కార్యక్రమం

హైదరాబాదు నగర పౌరసంఘం వారు ఇంటింటికీ నిబ్బందిని పంపి దోమల నిర్మూలన కార్యక్రమాన్ని క్రింద పనులనుపరిచిన తేదీలలో అమలు చేయిస్తారు.

ఆగాపురా, ఉందాబజారు 22, 23 తేదీలు, హబీబ్‌నగరు, దూద్‌బవులి 24 తేదీ, పంజాలాల్ బరాదరి 25 తేదీ, మల్లేపల్లి, పంజాలాల్ బరాదరి 26 తేదీ, మల్లేపల్లి, షకర్ గంజ 27 వ తేదీ.

ప్రజలు సహకరించవలసిందిగా నగర పౌరక సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

ఘంటసాల పాటల పోటీ

కీ. శే. పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావుగారి 53వ జన్మదినోత్సవ సందర్భంగా 1976 జనవరి ఆఖరి కారంలో నిర్వహింపబోవు 'పాటల పోటీ'లో పాల్గొను ఉత్సాహవంతులు వివరాలకు 25 పైసల స్వంత చిరునామా గల కవరును డిసెంబరు 30వ తేదీ లోగా కార్యదర్శి, అరుంధతి అర్ట్ థియేటర్స్(రిజిస్టర్డ్), 2—185 రవీంద్ర నగర్, సీతాఫలచుండి, సికింద్రాబాద్—25 నుండి పొందవచ్చును.

మరాటీ విజ్ఞాన పరిషత్

దశమ వార్షిక మరాటీ విజ్ఞాన సమ్మేళన (వార్షిక విజ్ఞానశాస్త్ర మహాసభ) డిశంబరు 25 నుంచి యిక్కడ జరుగుతుందని ప్రచార సంఘం కన్వీనర్ శ్రీ బి. ఎం. దేశ్‌పాండే ప్రకటించారు.

'టాటా' ప్రాథమిక పరిశోధన సంస్థకు చెందిన ప్రొఫెసర్ బి. ఎం. ఉద్గాంకర్ డిశంబర్ 25 ఉదయం 10—30కి మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారు.

'ఇండియా' బదులు 'గంగ': కె. ఎల్. రావు సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21: ఇండస్ (సింధు) అనే పదం ఆధారంగా ఇండియా అనే పేరు మన దేశానికి వచ్చిందని, కాబట్టి ఆ సింధునది దాదాపు పూర్తిగా మన ఆధీనం నుంచి తప్పిపోయింది గనుక "గంగ" అని మనదేశానికి పేరు మార్చడం భావ్యమని మాజీ కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. ఎల్. రావు సూచించారు.

'దుర్భిక్ష ప్రాంతాలకు గంగ' అనే అంశంపై సంగిస్తూ శ్రీ కె. ఎల్. రావు ఒక జాతీయ పథకం ప్రకారం గంగా నదీజలాల పూర్తి వాడకం జరిగితే దేశం ఎదుర్కొనే కొన్ని ప్రాథమిక సమస్యలను పరిష్కారం చేయవచ్చునని అన్నారు. 'ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్' ఈ గోష్ఠిని ఏర్పాటు చేసింది.

చేనేత పరిశ్రమ సమస్యలు: కోటయ్య సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21: చేనేత పరిశ్రమను రక్షణ కల్పించి, ఆధునికీకరించేందుకు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద చర్యలు తీసుకోవలసిన ప్రభుత్వం మరిన ప్రధానులు శ్రీమతి ఇందిరాగాంధి మరిన ఇస్తేనా, ఈ పరిశ్రమను దెబ్బతీస్తున్న ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాలేదని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నిన్న ఇక్కడ అన్నారు.

గత మూడుమాసాలుగా శ్రీ కోటయ్య ఇక్కడ కేంద్ర వాణిజ్యమంత్రి ప్రొ. డి. పి. చట్టోపాధ్యాయ, పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎన్. కౌల్, కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘుబాబు రెడ్డి, సమ్మిళితవారిని కలిసి చేనేతపరిశ్రమలో వున్న లక్షలాది చేనేత కార్మికుల జీవన పరిస్థితిని మెరుగు పరచడానికి తీసుకోదగు చర్యలను సూచించి వచ్చారు.

రంగులద్దిన, మరకలున్న వస్త్రాలతో పాటు చేనేతకే ప్రత్యేకించి కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించినా, జవుళి మిల్లులు, సరసమగ్గాలు కూడా వాటిని స్వేచ్ఛగా ఉత్పత్తి చేస్తూనే ఉన్నారనీ అయన అన్నారు. ప్రభుత్వం చట్టంద్వారా మిల్లులు, సరసమగ్గాలు వీటిని ఉత్పత్తి చేయకుండా నిషేధించాలని కోరారు. సరసమగ్గాలు ఉత్పత్తి చేసే వస్త్రాలమీద 'పెక్కు—మార్కు' ముద్రించి పెట్టిన తిరిగి ప్రాసెస్ పెట్టాలని సూచించారు.

నేతకారులకి నూలు, రంగులు, రసాయనాలు చౌకధరకు వెల్లడించడం అభిలషణీయం. వీటిగా మిల్లులు మొదలగు ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తిలో ఎక్కువ భాగం కేటాయించేట్లు చూడాలని అన్నారు. చక్కెర మిల్లులనుంచి, తద్వారా సహకారపరిశ్రమలనుంచి రేటిని కూడా నిర్ణయించాలని చెప్పారు.

60 శాతం మగ్గాలు సహకారసంఘాలు క్రింద తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించినదనీ, ఇప్పటికి వాటిలో 12 వేల చేత సహకార సంఘాలలో 14 లక్షల మంది సభ్యులుగానూ 6 వేల సంఘాలు నిద్రాణస్థితి ఉన్నాయని వివరించారు. మిగిలిన వాటిలో సభ్యులైన కొందరికి మాత్రమే పని కల్పిస్తున్నారు. కనుక, నిద్రాణమైన వారూ పట్టించుకోకుండా వున్న సహకార సంఘాలలో చేరేవారు సభ్యులుగా పెద్ద సంఖ్యలో చేరేటట్లు చెప్పబడే గ్రంథాలు ఇవ్వాలని కోరారు.

మగ్గాలు పూర్తిగా పనిచేసేందుకు వీలుగా తక్కువ పెట్టుడికి మగ్గానికి వెయ్యి రూపాయల వంటిగా బుణం ఇవ్వించాలని, అవసరమైతే ఇందుకు రాష్ట్రప్రభుత్వంలో చేనేతనివారి సహకార ఆర్థిక సంస్థలు వెలకొల్పాలని అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పంపిన విజ్ఞాపన పత్రంలో చేనేత కార్మికుల జీవన పరిస్థితి మెరుగు పరచి, వారికి భద్రత కల్పించేందుకు వీలుగా ప్రభుత్వ విధానం అమలు జరుగుతున్నట్లు అభిప్రాయం నెల్లడించారు.

బికనీర్ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వు

బికనీరు, డిసెంబరు 21: గజనీర్ సంస్థానం యావత్తు, దాని సరస్సులో సహా ప్రభుత్వ స్వాధీనం చేయబడాలని జిల్లాకలెక్టరు శ్రీ ఎం. ఎల్. గోయల్ ఉత్తర్వు చేశారు. ఆ సరస్సు ఆక్రమణం అంతా వెంటనే బికనీరు సంస్థానాధిపతి శ్రీ కర్ణిసింగ్‌కు చెందినది.

నేటి ఉత్తర్వు మునుపరించి సుమారు 15 వేల భీఘాల భూమి రాజస్థాన్, భూసంస్కరణల 1973 చట్టం క్రింద 15 వేల భీఘాల భూమి స్వాధీనం చేసుకోబడింది.

గవర్నర్ రాజభవనం, దాని ఆవరణ సుమారు 222 భీఘాల భూమిని ఆక్రమించుకున్నాయి. ఇప్పుడు ఆ భూమి పరించిన వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించబడింది.

వాగన్ల దోపిడిదార్లపై కాల్పులు: ఇద్దరి మృతి

హైదరాబాదు, డిశంబరు 21: బ్రిటిగుంటరైల్వే స్టేషన్‌లో వి మార్షలింగ్ యార్డులో గత బుధవారం రెండు వాగనులను పగులగొట్టి గోధుమబస్తాలు బట్టలు పెట్టెలను ఎత్తుకుపోతున్న దోపిడిదారులపై రైల్వే రక్షకదళానికి చెందిన సబ్‌ఇన్‌స్పెక్టరు కాల్పులు జరిపారు. ఫలితంగా యిద్దరు దోపిడిదారులు చనిపోయారని యక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలిసింది.

బుధవారం సాయంత్రం 5 గంటలప్పుడు 50-60 మంది వాగనులు దోపిడికి పూనుకున్నారు. ఆర్. పి. ఎఫ్. రక్షకులు వారిని నివాలు చేసేవరికి దోపిడి దారులు వారిపై ఇనుపపూవులు, గొడ్డళ్లు, రాళ్లు విసిరారు. ఫలితంగా ఆర్. పి. ఎఫ్. రక్షకులు గాయపడ్డారు. అప్పుడు సబ్—ఇన్ స్పెక్టరు కాల్పులు జరిపారు.

ఇనాముభూములు: త్వరలో ఆర్డినెన్సు

నల్గొండ, డిశంబరు 21: మన రాష్ట్రంలో బలహీన వర్గాలకు ముఖ్యంగా హరిజనులకు చెందిన ఇనాము భూములు కాలక్రమేణా ఇతరుల హస్తగతమైనవని, నీటి విషయంలో యిదివరలో రాష్ట్రప్రభుత్వం చేసిన శాసనము హైకోర్టు కొట్టివేయడము జరిగినది. మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వము సీరియస్‌గా ఆలోచన చేసి త్వరలోనే ఆర్డినెన్సు జారిచేయగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు యిటీవల యిక్కడ బహిరంగ సభలో చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ విస్తరణ

న్యూఢిల్లీ, డిశంబరు 21: ముఖ్యనగర సరుకుల పంపిణీ విషయంలో గ్రామీణ ప్రజలుకూడా ప్రయోజనం పొందడానికి వీలుగా, నగరాలు పట్టణాలయ చుట్టుప్రక్కల వున్న గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ పంపిణీవ్యవస్థ విస్తరింప బడుతోంది.

దేశమంతటా కూడా ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ పటిష్టం చేయబడుతోందని ఒక అధికార పత్రికా ప్రకటనలో తెలియ జేయబడింది.

మొదటి దఫాగా ముఖ్యనగర సరుకుల పంపిణీకి సమానాంతరకాలు ప్రవేశపెట్టబడుతున్నట్లోట్లు గడించిన అనుభవం ప్రాతిపదికగా, వివరమైన సలహా సూత్రాలు రూపొందించబడుతవి.

పరిశ్రమల్లో పనిచేసేకార్మికులకు గృహాల నిర్మాణానికి రు 1 కోటి

హైదరాబాదు, డిశంబరు 21: పరిశ్రమలలో పనిచేసే వారికి సంబంధించిన గృహ నిర్మాణ పథకాలకు జనతా సంచార్య ప్రణాళికక్రింద రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు కేటాయించింది 1200 ఇళ్ల నిర్మాణానికి పథకాలు రూపొందించబడినవని కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రకటించారు.

ఆయన తమ ప్రకటనలో యింకా యిలా తెలియజేశారు: 1974—75 వార్షిక ప్రణాళిక కాలంలో 164 క్వార్టర్లు (గృహాలు) నిర్మాణం పూర్తయింది. 75—76 ఆఖరుకు మరో 126 గృహాల నిర్మాణము పూర్తవుతుందని భావించబడుతోంది.

ఇక్కడ నవత్‌నగర్‌లోను, జనిస్తాన్ పూరిలోను విశాఖపట్నంలోను క్వార్టర్లు నిర్మాణాన్ని ప్రభుత్వం చేబట్టింది.

76—77 సంవత్సరానికి రూపొందించిన పథకంక్రింద ఆదోని, విశాఖపట్నం, విజయవాడలలో కూడా పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఇళ్లు కట్టించి యిచ్చేందుకు పథకం రూపొందించబడింది. రు. 2స్థర క్షల ఖర్చుతో రాజమండ్రి, సీమెంట్ నగర్, ఆముదాలవలస, సిర్పూర్, తణుకు పట్టణాలలో యజమానుల తరఫున కార్మికులకు గృహాల నిర్మాణం జరుగుతుంది. చిత్తూరు, రాజమండ్రి, మాచర్లలో రు. 1టిస్థర లక్ష ఖర్చుతో సహకారరంగం క్రింద గృహాల నిర్మాణం జరుగుతుంది.

రాష్ట్రంలో కార్మికులు ఎక్కువగా వున్న చోట పెద్ద ఎత్తున గృహ నిర్మాణాల నిమిత్తం భూములు స్వాధీనం చేసుకునే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

నాల్గవ పంచవర్ష ప్రణాళిక అంతానికి రాష్ట్ర ప్రభుత్వము 5121 ఇళ్ల కట్టింది.

లెబనాన్‌లో ఉద్రిక్తత

బీరూట్, డిశంబరు 21: ఉత్తర లెబనాన్ గవర్నర్ హత్యానంతరం లెబనాన్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పెద్ద ఎత్తున అల్లర్లుజరిగే సావకాశముంది.

బీరూట్‌కు 50 కిలోమీటర్ల దూరంలో విజాలేలో నిన్న జరిగిన సంఘర్షణలలో 20 మంది గాయపడ్డారు.

వాంకుల పరపతి విధానంలో మార్పులు రావాలి: శ్రీ కాసు

న్యూఢిల్లీ, డిశంబరు 21: బాంకులు తమ సాంఘిక, ఆర్థిక లక్ష్య సాధనకు తోడ్పడాలంటే, అవి తమ పరపతి విధానంలో మూలమైన మార్పులు తీసుకరావాలని కేంద్రాంగకాళ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

నిన్న యిక్కడ వైశ్యా బాంకు బ్రాంచి ప్రారంభోత్సవం జరుపుతూ, గ్రామీణ రైతులకు, ముఖ్యంగా సన్నకారు రైతుల పరపతి అవసరాలపట్ల బాంకులు ఎక్కువ శ్రద్ధ చూపాలని అయన అన్నారు. ఈనాటికి కూడా వ్యవసాయరంగానికి పెట్టుబడి సమకూర్చడంలో జాతీయ బాంకులతో సహా అన్ని బాంకుల కృషి ఆశాభంగం కలిగించేదిగానే వుందని, యీ పరిస్థితి విచారకరమైనదనట్టిదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ టి. ఎ. పయి మాట్లాడుతూ, చిన్నవారికి పరపతి యిచ్చే విషయంలో పెద్ద బాంకులు యింకా 18 వ శతాబ్దంనాటి విధానాన్ని అనుసరిస్తున్నాయని విమర్శించారు. చిన్నవాళ్ళ డిపాజిట్లు స్వీకరించడానికి సిద్ధపడే బాంకులు వారికి ఋణాలు యివ్వడానికి ముందుకు రావడం లేదన్నారు.

ప్రస్తుతం బాంకులు అనుసరిస్తున్న విధానంవలన గ్రామీణ ప్రాంతాలలోనిడబ్బును పట్టణ ప్రాంతాల అభివృద్ధికి వినియోగించుకోవడం జరుగుతున్నదని, యిలా చేసే హక్కు బాంకులకు లేదని శ్రీ పయి అన్నారు.

బొంబాయి, డిసెంబరు 21: విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ పారిస్ నుంచి నిన్న సుఖాన్నం వచ్చారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:

సోగ్గాడు—	జమంత్, మీనా, అప్పర, చిత్రాణ
ఎవరులేని మనిషి—	వెంకటేశ్, పద్మజ
తానిల్దారుగారి అమ్మాయి—	ప్రభాత్, రీగల్
జ్వాలాద్వీపరహస్యం—	అంజలి, స్వప్న
కర్ణ—	దీపక్
రామదాసు—	అలంకార్
వాల్మీకి—	కమల్
స్వర్గం నరకం—	సంగం, రాజేశ్వర్.
ముత్యాలముగ్గు—	సుదర్శన్—70
దేవుడులాంటి మనిషి—	శాంతి, సెలెక్ట్
దేవుడే దిగివస్తే—	బాలాజీ, నోబుల్
కంచుకోట—	సాగర్
ఈ కాలం దంపతులు—	సత్య
గుణవంతుడు—	సుదర్శన్ 35
తీర్పు—	ఆమరీ
బలిపీఠం—	శారద
తోటరాముడు—	విజయలక్ష్మి

హిందీ:

పరార్—	విక్రాంతి, సంగీత్, శాన్, అల్కా
టల్ జన్—	దిల్‌షాద్, ప్రశాంత్
సన్యాసి—	రాయల్
ఆఖరీదావ్—	సన్‌రంగ్
స్కార్ కీయేజా—	మినర్వా
దిల్ దియా దర్ద్ లియా—	ఆశా, అజంతా
హీరో—	రామకృష్ణ 70 ఎం.ఎం. మనోహర్
లఫంగే—	కల్పనా
పిక్నార్—	జప్పుడ్
జిగ్రీదోస్త్—	డ్రీంలాండ్
గీత్‌గాతాచల్—	రామకృష్ణ 35 ఎం. ఎం
ఆగ్‌లే లగ్‌జా—	పాలస్
కహానీ కిస్మత్ కీ	రాహత్ మహల్
కోరాకాగజ్—	ప్రకాష్
దఫా 302 —	శక్తిమహల్
కహానీపై ముఖడోరాజా—	అశోక్
సీతా అపూర్ గీతా—	సుధా
కాలాసోనా—	జియా
దమర్— ఎ— మదీనా—	తాజమహల్, యూకుత్‌మహల్
దోజాసూన్	జగత్

ఇంగ్లీషు

స్కైజాక్—	లిబర్టీ
ది టెన్ ఫిట్టెస్ట్—	లత
బ్రేక్ ఫుట్—	సత్యరాజ
రైడర్ ఆన్ ది రైన్—	శ్రీనివాస్
న్యూయార్క్ కాలింగ్ సూపర్	డ్రాగన్—
రోమియో అండ్ జూలియట్—	లైట్‌హౌస్ టవోలీ
డెడ్ ఈజ్ ఫ్రీక్ —	స్లాజ

ఉదయంసినిమాలు

తెలుగు:

కులగోత్రాలు	మీనా
రాజమకుటం	రహత్‌మహల్
సగసాధిస్తా	సాగర్
దక్షయజ్ఞం	కమల్
శ్రీకృష్ణవిజయము	జగత్
నూయింటి పెలుగు	వెంకటేశ
మురళీకృష్ణ	టిక్
ఆజన్మ బ్రహ్మచారి	సుదర్శన్—70
భక్తరామదాసు	సుదర్శన్—35
ఋణానుబంధం	సంగం
మాయాబజార్	శాంతి
పసిడిమనసులు	ప్రభాత్
మోసగాళ్ళకు మోసగాడు	రీగల్
బంగారుగాజులు	అంజలి
ప్రేమించి చూడు	అలంకార్
చెల్లెలి కాపురం	బాలాజీ
నిండుకథ	మినర్వా

హిందీ:

టీస్‌సాల్ బాద్	లిబర్టీ
హవస్	స్కైలైట్
చల్‌తీకా నామ్ గాడీ	అశోక్
హమ్ షకల్	సన్‌రంగ్
ప్రభాత్	శ్రీనివాస
మధుమోహన్ తీర్థయాత్ర	దిల్‌షాద్
దో చోర్	బసంత్
రోఫర్	పారడైజ్
డూండ్	విక్రాంతి
తీన్‌మూర్తి	ప్రశాంత్
హందో ఢాకూ	అజంతా
గాంబ్లర్	సత్యరాజ
సాతీ	కల్పనా
బనియాద్	జప్పుడ్
సుభా—ఒ—శ్యామ్	లత
ఇంగ్లీషు	
జెన్‌పార్	సంగీత్

సాంఘిక కార్థిక ప్రగతికి అనుకూల పరిస్థితి: రాష్ట్రపతి

న్యూఢిల్లీ, డిసెంబరు 21: సాంఘికంగా, ఆర్థికంగా శీఘ్రతరాభివృద్ధి సాధనకు దేశంలో పరిస్థితి చాలా అనుకూలంగా ఉందని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమద్ నేడు ఇక్కడ అన్నారు.

ఇక్కడి నుంచి వెలువడే "నేషనల్ ఇన్‌ఫర్మేషన్ టైనాన్స్ వీక్లీ" అను పత్రికల 34వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ, ఆర్థికరంగంలో పెద్ద ఎత్తున పురోగమించేందుకు అన్ని పరిస్థితులూ అనుకూలంగా ఉన్నాయని రాష్ట్రపతి తెలియచేశారు

ద్రవ్యోల్బణం అదుపు చేయడంలో సాధించిన విజయాన్ని వ్యవసాయరంగంలో కనిపిస్తున్న అభివృద్ధిని, ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని ప్రజలలో కనిపించే జాగృతిని ఆధారం చేసి ఆయన ఈ మాటలు అన్నారు.

ఈ యేడాది ఆహారధాన్యాల ఉత్పత్తి 115 మిలియన్ టన్నులు చేరగలదన్న ఆశాభావాన్ని, అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం పారిశ్రామికోత్పత్తిలో కనిపించిన ప్రగతి ముఖ్యమైన విషయాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది జాతీయాదాయం 5 లేక 6 శాతం పెరగగలదన్న ఆకాంక్షను ఆయన వెల్లడించారు.

అయితే ఇది మనలో అలసత్వాన్ని, అప్రమత్తతకు దారితీయరాదని ఆయన అన్నారు. రానున్న సంవత్సరాలలో సాధించిన జాతీయాదాయం ఏటా ఐదు లేక దుస్థర శాతం పెరిగేందుకు నిర్విరామంగా కృషి చేయాల్సి వుంటుందన్నారు. గత నాలుగేండ్లలో సన్నా వ్యవసాయరంగంలో అభివృద్ధి మరింతగా పుంజుకుంటేనే ఇది సాధ్యం కాగలదన్నారు. ఈ దృష్టితో చూస్తే వ్యవసాయం అభివృద్ధి పద్ధతులలో జరిగేందుకు వీలుగా సాంకేతిక, వ్యవస్థాగతమైన మార్పులకు మనం అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు.

ఆహారం, ఇంధనం, ఎరువులు ధరలు పెరిగి, వాటి దిగుమతుల మూలంగా మనం విదేశీ చెల్లింపుల విషయంలో చాలా బరువును భరించాల్సి వస్తోంది. ఈ సవాలును ఎదుర్కోడానికి మన ఎగుమతులు భారీఎత్తున పెరగాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా, ఇటీవల పశ్చిమాసియా దేశాలలో తమ పర్యటనను ప్రస్తావించి, ఈ దేశాలకు మన ఎగుమతులు పెంచే అవకాశం చాలా కనిపించిందన్నారు. అలాగే మనకు ఉత్పత్తి దేశాలు మనకు పెట్టుబడి సమకూర్చనూ వస్తున్నారు. ఈ రెండూ సాధ్యమైతే ఆసియా, ఆఫ్రికాలలోని పర్యమాన దేశాల కెంతయినా ప్రయోజనం లభించగలదని చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పంపిన సందేశంలో ఉత్పత్తిని పెంచి, దానిని అందరికీ సమానంగా పంచేందుకు, బలహీనవర్గాలకు గ్రామీణులకు త్వరగా ప్రయోజనం కలిగే విధంగా 20 అంశాల కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు.

'వందేమాతరం' శత జయంతి

పూనే, డిశంబరు 21: 'వందేమాతరం' శతజయంతిని జరపాలని, ఈ సందర్భంగా ప్రత్యేక తపాలా బిళ్లలు, వందేమాతరం పాట చిత్రీకరణతో వాణిజ్య చిత్రం తీయాలని కోరుతూ ఇక్కడ జరిగిన అఖిలభారత హిందూ మహాసభ 45 వ సర్వసతినిధిసభ తీర్మానించింది.

ప్రభుత్వ విదేశాంగ విధానంపట్ల మహాసభ తీవ్రఆందోళనను వెల్లడించింది.

అగ్నిప్రమాదంలో క్షయరోగి సజీవ దహనం

హైదరాబాద్, డిశంబరు 21: ఆసిఫ్‌నగర్ సమీపంలోని ఎర్రగడ్డ గ్రామంలో గత గురువారం సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక క్షయరోగి సజీవదహనమైపోయారు.

ప్రక్కన వున్న ఇళ్లకు బట్టినుండి నిప్పురవ్వ ఎగిరివచ్చి క్షయరోగి వున్న గుడిసెపై పడటంలో యీ అగ్నిప్రమాదం సంభవించినట్టు తెలుస్తోంది.

భారతదేశంలో నిర్మించబడింది
ప్రపంచమంతటికోసం. మరియు మీకోసం.



కొత్త
ప్రిన్స్
డీలక్స్4
భారతదేశపు అత్యధికంగా
అమ్ముడుపోయే తక్కువ ఎగుమతి మోడల్.
ఫిలిప్స్
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్
CMPR-346 102 TE

డీలర్లు: వాసవి జనరల్ స్టోర్స్, తిమ్మచర్ల, గుంతకల్-2. | వాసవి జనరల్ స్టోర్స్, నెహ్రూ రోడ్, కర్నూలు. | శ్రీ సత్యనారాయణ ఎలెక్ట్రికల్ స్టోర్స్, బస్ స్టాండ్ సమీపం, హిందూపూర్.

అతి గాఢంగా పనిచేసే
అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

చర్మవ్యాధులకు ఉపయోగపడే సాధారణ ఆయింట్‌మెంట్లు ఎక్కువగా చర్మంలోపలకు ప్రవేశించలేవు. కాని అమోఘమైన చర్మరోగ నివారణ ఔషధాలు విశిష్టంగా చేరుతుండడంచేత అమృతాంజన్ మాత్రంలోపలకు ప్రవేశిస్తుంది. సాధారణ చర్మవ్యాధులను శీఘ్రంగా నిర్మూలించి చర్మాన్ని పూర్వస్థితికి తెచ్చి సహజంగాను ఆరోగ్యకరంగాను ఉంచుతుంది. ఈరోజే ఒకటి కొనండి!

Amrutanjan plus dermal Ointment for RINGWORM, ECZEMA ETC.

అమృతాంజన్ లిమిటెడ్ 14/15 ఎఫ్ చర్చిరోడ్డు మద్రాసు 600 004

SAA/AM/1906 TEL

వరి పైరును ఆకుచుట్టు పురుగు (నాముతెగులు) మరియు పచ్చ పురుగులనుండి రక్షించుటకు సెవిన్ 50 డబ్లు.పి మరియు సెవిమాల్ 40 ఎల్.వి. వాడండి

ఎకరమునకు 1 కిలోనుండి 1.25 కిలోల వరకు.

ఎకరమునకు 750 గ్రాములనుండి 1 కిలో వరకు

అధిక రక్షణ అధిక ఉత్పాదన

UNION CARBIDE
యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్
పోష్టు బాక్స్ - 138 గుంటూరు - 522003.
సెవిన్, సెవిమాల్ యూనియన్ కార్బయిడ్ కార్పొరేషన్ అం. స. రా. వారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కులు

మహబూబ్ నగర్ మునిసిపల్ కార్మికులకురుణాలు

మంత్రి మహేంద్రనాథ్ పంపిణీ

మహబూబ్‌నగర్, డిశంబరు 21: పట్టణ స్థానిక సంస్థల కార్మికులు 80 మందికి ఋణాలు ప్రధాన యూనియన్ బాంకులు.40 వేలు మంజూరు చేసింది. ఇటీవల టవున్ హాలులో ఏర్పాటయిన ఒక సభలో మార్కెటింగ్ శాఖమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్. ఒక్కొక్కరికి రు. 500 వంతున పంపిణీ చేశారు. ఈ కార్మికులందరూ హరిజనులు కావడం ఇక్కడ గమనార్హం. సభకు కార్మికుల సంఘాధ్యక్షుడు శ్రీ కె. కృష్ణ రావు అధ్యక్షత వహించారు.

కార్మికులు సమైక్యంగా తమ హక్కులు స్థాపించుకోవాలని మంత్రి సలహాఇచ్చారు. శాసనసభ్యులు శ్రీయుతులు ఎస్. నరసన్న, శ్రీ జయచంద్రం, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎం. రామచంద్ర రెడ్డి సభకు హాజరైనారు. ఇలా కార్మికులకు ఇక్కడ ఋణాలు మంజూరీనది యూనియన్ బాంక్ ఆఫ్ ఇండియా దే.

ప్రధాని జీవితంపై మహాత్ముని ప్రభావం

న్యూఢిల్లీ, డిసెంబరు 21 : మహాత్మా గాంధి ప్రభావం తమ జీవితంపై చాలా వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న తమను తమ నివాసంలో కలుసుకున్న అభినందన సమితి సభ్యులతో అన్నారు.

"ఎవరి ప్రభావం నాపై ఎక్కువగా వున్నదని నన్ను తరచు అడుగుతూ వుంటారు. నా స్పష్టమయిన సమాధానం మహాత్మా గాంధి అని చెప్తుతున్నాను. ఆయనతో సాన్నిహిత్యం నెరపిన వారెవరూ ఆయన ప్రభావం నుంచి తప్పించుకోలేరు. అయితే ఇంకా ఎక్కువ ప్రభావం భారత ప్రజలది" అని ఆమె చెప్పారు.

'ది స్పిరిట్ ఆఫ్ ఇండియా' నాలుగు సంపుటాల సెట్‌ను అభినందన సమితివారు ఆమెకు బహూకరించారు.

"ఇలాంటి అభినందన గ్రంథాలను వయసులో చాలా పెద్దవారయిన వారికి, లేదా క్రియాశీలక జీవనం ముగింపు కొచ్చిన వారికి మాత్రమే ఇవ్వడం మంచిది. అయినా మిత్రులు, సహచరులు ఈ సంపుటాల ప్రచురణ జరిపించాలని పట్టుబట్టారు. నిజానికి ఇది నాకు ఇరకాటంగా వున్నా అంగీకరించకతప్పలేదు" అని శ్రీమతి గాంధి అన్నారు.

సమితి తరపున రైల్వేమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి వాటిని ఆమెకు అందజేశారు. ఇంకా శ్రీయుతులు శంకర దయాల్ శర్మ, ఉమాశంకర్ దీక్షిత్, కరన్‌సింగ్, వి. సి. శుక్లా, కె. సి. పంత్, చంద్రజిత్ యాదవ్ ప్రభృతులు కూడా హాజరయారు.



ఈ నెల 12న కాకినాడలో గవర్నరు శ్రీ ఎన్. ఓబుల్ రెడ్డి, పెన్తులకిచ్చే యాంత్రిక పడవల జలప్రవేశోత్సవం జరిపినప్పటి చిత్రం

బ్లాకు, తాలూకా కేంద్రాలలో బహిరంగ రంగస్థలాల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21 : రాష్ట్రంలో బ్లాకులు, తాలూకాల కేంద్రపట్టణాల్లో బహిరంగ రంగస్థలాల నిర్మాణానికై స్థానికులు విరాళాలతో ముందుకు వస్తే ఆ ఖర్చులో సగభాగం చలన చిత్ర అభివృద్ధి సంస్థ భరిస్తుందని ఆర్థిక, సమాచార శాఖలమంత్రి శ్రీ పీడతల రంగారెడ్డి నిన్న యిక్కడ ప్రకటించారు.

గాంధి భవనంలో ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారుల మహాసభలకు ప్రారంభోత్సవం జరుపుతూ, ఈ బహిరంగ రంగస్థలాలను చివరికి సమగ్రమయిన థియేటర్లుగా అభివృద్ధి చేసుకోనేట్లుగా వారు డిజైన్ చేసుకోవలసివుంటుందని ఆయన తెలియజేశారు.

నాటక కళోద్ధరణకై ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన 25 థియేటర్ల నిర్మాణ కార్యక్రమం రెండేళ్లలగీ పూర్తి అవుతుందని ఆయన అన్నారు. దీనిపై అయ్యే ఖర్చులో సగం ఫిలిం అభివృద్ధి సంస్థ, నాల్గవ వంతు తిరుపతి దేవస్థానం, మిగిలినది ప్రజలు భరించడం జరుగుతుంది.

రాష్ట్ర సంగీత నాటక ఎకాడమీ శాఖలను ప్రతి జిల్లాలో పెట్టాలని ఆయన సూచిస్తూ, అందుకయ్యే ఖర్చు ప్రభుత్వం సమకూర్చుతుందని హామీ నిచ్చారు. నాటక కళ ప్రస్తుత సామాజిక సమస్యలను ప్రతిబింబించాలని ఆయన కోరారు.

సంగీత నాటక ఎకాడమీ అధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాల్‌స్వామి సభకు అధ్యక్షత వహిస్తూ, నాటక కళను పునరుద్ధరించే బాధ్యత అన్ని రంగాలపై వున్నదన్నారు.

విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రముఖ రంగస్థల నటుడు కీ. శే. రఘురామయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించి,ఆయన పేర ఏర్పాటయిన నగరానికి ప్రారంభోత్సవం జరుపుతూ, కళాకారుల సమస్యలను ఒక నివేదికగా ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు.

సినీనటి శ్రీమతి జమున పేద కళాకారులకొరకు ఎకాడమీ పెట్టిన సహాయ నిధిని లక్ష రూపాయలకు పెంచాలన్నారు. శ్రీ పి. గోవిందబౌదరి ఎకాడమీ రంగస్థల కళాకారుల సమస్యల పరిష్కారానికి ఒక ఉపసంఘాన్ని వేయాలన్నారు.

శ్రీయుతులు విడియాల చంద్రశేఖర రావు, కె. వి. సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు.

అనంతరం సంగీత నాటక ఎకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజుకు సన్మానం జరిగింది. శ్రీ రంగారెడ్డి ఆయనకు పట్టుశాలవను, శ్రీ సేతేటి శివరాం సన్మాన పత్రాన్ని సమర్పించారు. శాసన సభ్యులు శ్రీమతి సుమిత్రాదేవి శ్రీమతి జమున ప్రభృతులు మాట్లాడారు. శ్రీ కృష్ణంరాజు ఉచిత రీతిన జవాబిచ్చారు.

సురభి నాటక పితామహ శ్రీ నటరాజ గోవిందరావు వర్ధంతి సభ కూడా జరిగింది. ఈ సందర్భంలోగీ శ్రీమతి పూర్ణిమ,శ్రీ చంచారావును సన్మానించారు.

రు. 50 కోట్లు ఉక్కు సామగ్రి ఎగుమతులకు బేరాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 20 : భారతదేశం ఉక్కు ఎగుమతుల మార్కెట్‌లో పెద్ద పెద్దఎత్తున ప్రవేశించింది. సయిల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వివిధ దేశాలకు రు. 50 కోట్ల విలువ గల ఉక్కు సామగ్రి సప్లయికి 15 పెండర్లు సంపాదించగలిగింది.

ఇటీవల రెండు ఈబిస్సియన్ కాంట్రాక్టులను గెలుచుకున్నది. వాటికి లోబడి రు. 22 కోట్లు విలువకు 122 వేల టన్నుల ఉక్కు సామగ్రి సప్లయి చేయవలసి వుంటుంది. విదేశీ ద్రవ్యంలోనే చెల్లింపు జరుగుతుంది.

ఒక కంట్రాక్టు ననుసరించి లక్ష టన్నుల నిర్మాణ ఉక్కు సామగ్రి, మరో కంట్రాక్టు ననుసరించి 22 వేల టన్నుల పట్టాలు ఈజిప్టుకు సప్లయి చేయాలి. ఈ సరుకు నౌకల కెక్కించడం రానున్న మూడు వారాలలో ప్రారంభమవుతుంది. 1976 మధ్య నాటికి సప్లయిలు పూర్తవుతాయి.

ఇప్పటివరకు ఈ ఏడాదిలో రు. 53 కోట్ల మేరకు ఎగుమతులు జరిగాయి. మొత్తం వచ్చి వున్న బేరాల విలువ రు. 200 కోట్లు పైచిలుకు వున్నది. ఈ ఏడాదిలో రు. 100 కోట్ల విలువకు సామగ్రిని నౌకల కెక్కించాల్సి వున్నది.

బి. ఎన్. రెడ్డికి ఢిల్లీలో సన్మానం

న్యూఢిల్లీ, డిశంబరు 21: చలనచిత్రాలు, భారతీయ వారసత్వాన్ని సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేవిగా వుండాలని, 1975 కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు విజేత శ్రీ బి. నరసింహారెడ్డి—బి. ఎన్. రెడ్డి — చెప్పారు.

1930—40 మధ్య వచ్చిన బెంగాలీ చిత్రాలు, సినీ వ్యక్తులు, తనను అమితంగా ఆకర్షించారని యిక్కడ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ రెడ్డి వెల్లడించారు.

ప్రేక్షక లోకానికి అర్థం అయ్యేవిధంగా, నిర్మాతలు, ప్రాంతీయ భాషలలో నిర్మించే చిత్రాలను డబ్బింగుచేసి ఉపశీర్షికలు పెట్టాలని సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి చేసిన సూచనపట్ల ఆయన హర్షం ప్రకటించారు. అయితే అలాంటి సినిమాలను అర్థం చేసుకోవాలంటే ప్రేక్షకులకు కొంత శిక్షణ అవసరమన్నారు.

ఆరత్ బెంగాలీ నవలలు ఆధారంగా తెలుగు సినిమాలు ఏవీ తాను తీయలేకపోయానని, కాషీర్లైటు కొనటంలో గల చిక్కులే అందుకు కారణమని ఆయన చెప్పారు.

ఫాల్కే అవార్డు విజేత శ్రీ బి. ఎన్. రెడ్డి గౌరవార్థం, ఢిల్లీలోని అనేక తెలుగు సాంస్కృతిక విద్యసంస్థలు సమిష్టిగా ఒక సన్మాన పత్రం సమర్పించాయి. ఈ ఉత్సవానికి పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, సినీనటులు,, నిర్మాతలు హాజరైనారు.

కుటుంబ నియంత్రణ: బీహారు ప్రభుత్వం తీవ్ర చర్యలు

పాట్నా, డిసెంబరు 21 : కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని 1973—74 నుంచి వరుసగా మూడేండ్లలో నిర్దేశించిన లక్ష్యంలో సగం మేరకు కూడా సాధించలేకపోయిన ఉద్యోగులను సర్వీసు నుంచి తొలగించడంతో సహా కటినచర్యలు గైకొనాలని బీహారు ప్రభుత్వం నిశ్చయించింది.

ఆరోగ్యమంత్రి శ్రీ బిందేశ్వరి దుబే నేడిక్కడ ఈ విషయం నెల్లడిస్తూ, లక్ష్యాన్ని మించి సాధించగలిగిన వారికి సముచిత పారితోషికం ఇవ్వబడుతుందన్నారు. శస్త్రచికిత్స తదితర సేవల నిమిత్తం ప్రతి జిల్లాలోను 34 శిబిరాలు తెరువబడినవని, ఇవి వచ్చే ఏడాది మార్చి నెల వరకు కొనసాగించబడగలవని చెప్పారు.

మనోహర రూపానికి
నేషనల్స్
కాశ్మీర్ స్నో
కాశ్మీర్ స్నో
కాశ్మీర్ స్నో
కాశ్మీర్ స్నో
KIRON

WIREMEN!
జాగ్రత్త వహించండి
నఖిలీవి, ప్రమాణరహితమైన
హౌస్ వైరింగ్
ఈక్రింది పేరుతో విక్రయించినపుడు
FREE GIFT COUPON
పథకము నిన్నుడు 30-6-75 నుండి 31-12-75 వరకు పొడిగింపబడింది
Finolex
మాచే తయారుచేయబడిన నఖిలీవి ప్రమాణరహితమైన వైరింగ్‌ను "ఫినోలెక్స్" పేరును పైన ముద్రించి విక్రయించుచున్నట్లు మా దృష్టికి వచ్చినది. మా భాతాదార్లు అసలైన "ఫినోలెక్స్" హౌస్‌వైరింగ్‌నుండి అడిగే వాణ్ణావి ఈ కారణంగా కోల్పోతున్నారు. కనుక మీరు కొనేముందుగా ఈ క్రింది స్పెసిఫికేషన్లు వున్న హౌస్ వైరింగ్‌నే ఎంచుకోండి.
ఫినోలెక్స్ ఫ్లెక్సిబుల్ హౌస్ వైరింగ్
* సింగిల్ కోర్ కేబుల్సు * మెరుస్తున్న అసిడ్ బేర్‌కాపర్ కండక్టర్
ప్రైవేట్ గ్రేడు ఫినోలెక్స్ పి.వి.సి కాంపౌండ్‌తో
* సైజులు 14/.3ఎంఎం, 28/.3ఎంఎం 65/.3 ఎంఎం * కవరుతోగాని, కవరు లేకుండాగాని 91.44 మీటర్ల పాకింగ్, * ప్రత్యేకంగా రూపొందించిన ముడుతలు గల అట్టపెట్టె బహుమతి కూపనుతో సహా
Finolex Cables Limited
BOMBAY-POONA ROAD, PIMPRI, POONA-411 018
Phone: 82743/4/5.
INSIST ON QUALITY...
INSIST ON GENUINE Finolex
ADVERTS-FCC-76

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor : S. Radhakrishna. Phones: 36992, 35867.

డిశంబర్ 25 విడుదల!
అమితాబ్‌బచ్చన్
షర్మిలా టాగోర్
సంజీవ్‌కుమార్
నటించిన
శోలే
రమేష్ సిప్పీ
రమేష్ సిప్పీ చిత్రాలు
నవరంగ్ మూవీస్
క్రిస్టమస్, సంక్రాంతి సందర్భముగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మా శుభాకాంక్షలు

పెరిగిపోతున్న ధరలపైయుద్ధముప్రకటన!
మిల్లువారు మరియు శ్రీసిల్కోసూపర్‌షోరూమ్ మేనేజ్‌మెంటువారు నిర్ణయించినధరలు!!

చీరలు వివరములు	మార్కెట్ రేట్లు	శ్రీ సిల్కోసూపర్ రేట్లు
జరీనాచీర 1.3	రు: 78-40	57-50
అమెరికన్ ఆర్గంజా	68.75	53-90
సాదాఊతి ఊతి	85-00	70-00
ఊతి ఊతిప్రింట్	135-00	100-00
నైలక్స్‌ప్రింట్‌చీర	69-00	53-00
నైలక్స్ సాదాచీర	62-00	45-00
సిల్కుప్రింట్‌చీర	91-70	73-35

స్టాంపింగు, షర్టింగు వివరములు

100% టెరిన్ ప్యాంట్ బిట్టు	75-00	(1.10 మీ) 55.44
80x20 జర్నాట్ స్లాక్ బిట్టు	48.60	(1.50 మీ) 30.60

ఈ సదవకాశం జారవిడువకండి!
శ్రీసిల్కోసూపర్‌షోరూమ్
బీసెంటురోడ్ విజయవాడ.2 ఫోన్: 76912

"ఎదురులేనిమనిషి"
సాధించిన ఘన విజయం
మా థియేటర్‌లో "ఎదురులేని మనిషి" వారం రోజులకు 39,102 రూపాయలు వసూలుచేసి నెల్లూరు చలనచిత్ర కలెక్షన్లలో సరిక్రొత్త రికార్డు సృష్టించాడు.
13-12-75వ తేదీన జరిగిన మా థియేటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సినీ కళాకారులకు, డిస్ట్రిబ్యూటర్లకు, శుభాకాంక్షలు పంపినవారికి మరియు స్వయంగా విచ్చేసిన అభిమానులకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.
DEVI —థియేటర్ అనిత, నెల్లూరు.

ఇంతకుముందు పద్మశ్రీ శివాజీగణేశన్ విశిష్టపాత్రాభినయం చేసిన చిత్రాలన్నిటినీ మించిన మేటి నటన చూడండి!
మంజుల రోజారమణి నటించిన
కళాప్రపూర్ణ జిగ్గయ్య పంచదంతి
గుమ్మళ్లలక్ష్మణరావు సమర్పించు జయభేరి కంబైన్స్
దొంగల్లో దొర
ఎం.ఎస్.రాజు సంగీతం సమకూర్చిన
దర్శకత్వం బి.వి.రాజేంద్రప్రసాద్
నిర్మాత గుండు సత్యనారాయణమూర్తి
నిర్మలా పిక్చర్స్

సాంఘిక చిత్రం
తప్పక చూడండి!
ఎదురులేనిమనిషి
నిర్మాత సీతయ్య నాయుడు
దర్శకత్వం కె.ఎస్.ప్రకాశరావు
లక్ష్మీవిజయ్

మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్నభాగం ఉంది
FRENCH BELLES-LETTRES
HONEY BEE
హనీ బీ బ్రాంది చవిచూడండి. ఒక్కసారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి
హనీ బీ బ్రాంది
మార్కెట్ చేయువారు: హెర్బర్ట్‌సన్స్ లిమిటెడ్
UCP/HBB/2 Tel.